తెలుగు దినపత్రిక
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్త పత్రిక
30-05-2026
శనివారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 114
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
www.siridaily.com
సిరి
People's Voice వార్తపత్రిక
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
epaper.siridaily.com
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575

## కొత్త డిస్కమ్..
# కోటి తిప్పలు!

వందల మందితో లక్షల సర్వీసులా? అప్పులతోనే సంస్థ ప్రారంభమా?

- టీజీఈఆర్సీ విచారణలో భగ్గుమన్న ఉద్యోగ సంఘాలు, మేధావులు
- తెలంగాణలో మూడో డిస్కమ్ తీవ్ర వివాదం
- జూన్ 2 నుంచే ప్రారంభించాలని పట్టుదల
- అభిప్రాయ సేకరణలో 95 శాతం వ్యతిరేకత
- ఈఆర్సీ అనుమతి లేకున్నా పాలకవర్గం ఏర్పాటు

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిపాదించిన 'రైతు డిస్కమ్' (టీజీఆర్పీడీసీఎల్) లైసెన్స్ దరఖాస్తుపై శుక్రవారం జరిగిన తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ (టీజీఈఆర్సీ) బహిరంగ విచారణ అత్యంత ఉత్కంఠభరితంగా, నిరసనల మధ్య సాగింది. ఈ విచారణను చూస్తే.. రైతులు, మేధావులు, ఉద్యోగ సంఘాలు, విద్యుత్ నిపుణులు, ప్రతిపక్ష నాయకులు అందరూ ఒకవైపు నిలబడగా.. అధికార పక్షం, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు మాత్రమే మరోవైపు ఉన్నట్లుగా సీన్ కనిపించింది. విచారణ ప్రారంభం కాగానే టీజీఆర్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ మాట్లాడుతూ.. దేశంలోనే రైతుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటవుతున్న తొలి డిస్కమ్ ఇదని, ఉన్న రెండు డిస్కమ్‌ల నుండి 42 శాతం వాటాతో ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల విభజన

మిగతా 2వ పేజీలో..



## ఉద్యోగుల బకాయిల చెల్లింపులో
# రేవంత్ సర్కార్ స్పీడ్

- తొలి విడతగా రూ.2,000 కోట్లు విడుదల
- రిటైర్డ్ ఉద్యోగుల GPF బకాయిలకు పూర్తి క్లియరెన్స్
- కమ్యూటేషన్ బకాయిల చెల్లింపులు పూర్తి
- 100 రోజుల్లో రూ.6,000 కోట్ల చెల్లింపుపై ప్రభుత్వం ఫోకస్



2

# ఇందిరమ్మ ఇండ్లే రిఫరెండం



- సవాల్‌ను స్వీకరించే దమ్ముందా కేటీఆర్?
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, మే 29, సిరి న్యూస్ :**
గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల గురించి మాట్లాడే దమ్ము లేక హైదరాబాద్ ఇండ్ల మీద పడ్డావ్ అని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

మిగతా 2వ పేజీలో..

# తెలంగాణకు కేంద్రం నిరంతర సహకారం



- కాజీపేటలో 200 ఇంటర్ సిటీ రైళ్ల తయారీకి రంగం సిద్ధం
- ప్రధాని మోదీ, రైల్వే మంత్రి అశ్వినీలకు కిషన్ రెడ్డి కృతజ్ఞతలు

**హైదరాబాద్, మే 29, సిరి న్యూస్ :**
కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్‌కు 200 ఇంటర్‌సిటీ రైళ్ల తయారీ బాధ్యతను ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అప్పగించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిరంతర సహకారం అందిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు సోషల్ వి□డియా 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. రాబోయే అయిదేళ్లలో 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేయాలని రైల్వే శాఖ నిర్ణయించిందని తెలిపారు. దీనిపై సమీక్ష నిర్వహించి ఆ బాధ్యతను కాజీపేట రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ య□నిట్‌కు అప్పగిస్తూ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. వీటిని

మిగతా 2వ పేజీలో..

## ఎమ్మెల్యేలు జమీందార్లలా మారొద్దు
# పార్టీ కోసం పనిచేయాల్సిందే

- సోషల్ మీడియా ప్రచారంపై ఎమ్మెల్యేలకు సీఎం క్లాస్
- పార్టీ కోసం పనిచేయడంలో ఎవరికీ మినహాయింపు లేదన్న రేవంత్
- ప్రతి 10 రోజులకు క్షేత్రస్థాయిలోకి వెళ్లాలని మంత్రులకు ఆదేశం
- వలస ఓటర్ల ఓట్లు డిలీట్ కాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచన

3





# మేధో తెలంగాణ కోసం కృషి

- ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో యువతకు ప్రోత్సాహం
- పోటీ పరీక్షల్లో సమకాలీన వార్తా విశ్లేషణల కోసం 'వార్షిక' విడుదల
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం

**హైదరాబాద్, మే 29, సిరి న్యూస్ :**
ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలనే యువత ఆశలను సాకారం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో..

# పట్టణ పేదలు సంతృప్తి చెందేలా ఇళ్ల డిజైన్

- భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిర్మాణాలు
- రెవెన్యూ, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, మే 29, సిరి న్యూస్:**
పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు సౌకర్యవంతమైన, భద్రమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన ఇళ్లను నిర్మించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. పట్టణాల్లోని పేదవాడికి తన

మిగతా 2వ పేజీలో..





# రూ.25 లక్షల సుపారీ..

- హిట్ అండ్ రన్‌గా న్యాయవాది హత్య స్కెచ్.!
- మొయినుద్దీన్ హత్య కేసులో కీలక మలుపు
- రాజకీయ నేత, కుమారుడితో పాటు ఆరుగురు అరెస్ట్

3

# ఒక కార్డు.. ఎన్నో సేవలు

- ప్రభుత్వ సేవల్లో పారదర్శకతకే యూనిఫైడ్ కార్డు
- సీఎస్ రామకృష్ణారావు



**హైదరాబాద్, మే 29, సిరి న్యూస్:**
ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడం, పారదర్శకతను పెంపొందించడం, డిజిటల్ సేవలను ఒకే వేదికపై అందించడమే యూనిఫైడ్ స్మార్ట్ కార్డు ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వ

మిగతా 2వ పేజీలో..




2

# తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల

- వెబ్‌సైట్‌లో అందుబాటులోకి



# సేంద్రియ ఉత్పత్తులతో ఆరోగ్యం పదిలం

- రైతులు పంట వ్యర్థాలను కాల్చొద్దు
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

2

# ఇందిరమ్మ ఇండ్లే రిఫరెండం

**మొదటిపేజీ తరువాయి**

కేటీఆర్‌పై రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విరుచుకుపడ్డారు. అదే హైదరాబాద్‌లో ఇండ్ల అంశంపై సవాల్ చేస్తే ఆ సవాల్‌ను స్వీకరించే ధైర్యం లేక పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నావన్నారు. చేతల ప్రభుత్వం కాబట్టే, చిత్తశుద్ధి, సత్తా ఉన్నాయి కాబట్టే తొలి రెండున్నరేళ్లలోనే గ్రామాల్లో 4.5 లక్షల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించామని తెలిపారు. జూన్ 1న మరో 2.5 లక్షల ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించబోతున్నామని, హైదరాబాద్ పరిధిలో తొలి విడతలో లక్ష ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నామని వివరించారు. అవినీతి కేసుల నుండి తప్పించుకోవడానికి దిల్లీలో బీజేపీ నేతల ముందు మోకరిల్లింది మీరు.. ఈ విషయాన్ని స్వయంగా ప్రధాని మోదీ, బీజేపీ ఎంపీ సీఎం రమేష్, మీ సోదరి కవిత సైతం ప్రస్తావించారని ఎద్దేవా చేశారు. కేసుల మాఫీ కోసం కాషాయ నేతల కాళ్లు పట్టుకున్న మీకు పౌరుషం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. దళిత ముఖ్యమంత్రి నుండి డబుల్ బెడ్ రూం ఇండ్ల వరకు.. అన్నీ మాటలు తప్ప చేతలు ఎక్కడైనా ఉన్నాయా డ్రామారావు అని ప్రశ్నించారు. అవినీతి, అక్రమాల గురించి కేటీఆర్ మాట్లాడితే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంటుందన్నారు. ధరణి దందాలు, బినామీల బాగోతాలు, రియల్ ఎస్టేట్ అక్రమాలు.. 2014కు ముందు మీ ఆర్థిక పరిస్థితి ఏమిటటో.. పదేండ్లు అధికారంలో ఉండి విచ్చలవిడిగా ఎలా దోచుకున్నారో ప్రజలందరికీ తెలుసునని మంత్రి పొంగులేటి అన్నారు. గ్రామాల్లో మీరు పదేండ్లలో కట్టిన ఇండ్ల కంటే రెండున్నరేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రెట్లు నిర్మించిందన్నారు. హైదరాబాద్‌లో ఇండ్ల నిర్మాణంపై మరోసారి సవాల్ విసురుతున్నా.. బీఆరఎస్ ప్రభుత్వం పదేండ్లలో కట్టిన ఇండ్ల కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ ఇండ్లు నిర్మిస్తేనే ఎన్నికల్లో పోటీ చేస్తా.. కాంగ్రెస్ ఎక్కువ ఇండ్లు నిర్మిస్తే పోటీకి మీరు దూరంగా ఉంటారా.. అని కేటీఆర్‌నుద్దేశించి మంత్రి పొంగులేటి నిలదీశారు.

# ఒక కార్డు.. ఎన్నో సేవలు

**మొదటిపేజీ తరువాయి**

ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు. పౌరులకు వివిధ ప్రభుత్వ శాఖల సేవలు ఒకే కార్డుతో అందుబాటులోకి తీసుకురావాలని, వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న స్మార్ట్ కార్డు విధానాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో రామకృష్ణారావు శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే కార్డుఅన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది అనే విధానంతో యూనిఫైడ్ వెల్ఫేర్ కార్డును రూపకల్పనకు కార్యాచరణను రూపొందించాలని అధికారులను సీఎస్ ఆదేశించారు. రేషన్, పెన్షన్, మహాలక్ష్మి, తదితర అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆ కార్డుకు అనుసంధానించి ప్రజలకు అందించే సేవలను సులభతరం చేయాలని, అలాగే ప్రజల డేటా భద్రత, గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. దీనిపై తగు ప్రణాళికను రాబోయే పది రోజుల్లోగా సిద్ధం చేయాలని సీఎస్ సూచించారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, పెన్షన్ డేటా, ఆరోగ్య ప్రొఫైల్ వంటి సమాచారం కూడా ఈ కార్డుకు అనుసంధానం చేసే అవకాశాలను కూడా పరిశీలించాలన్నారు. సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, సబ్యసాచి ఘోష్, ముఖ్య కార్యదర్శులు సందీప్ కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తు, సిజిజి ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ రవిగుప్తా, కార్యదర్శులు గౌరవ్ ఉప్పల్, రఘునందన్ రావు, సమాచార, పౌరసంబంధాలశాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ జి.ముకుందరెడ్డి, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, సంయుక్త కార్యదర్శి (ఐటీఈ అండ్ సీ) అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ పేదలు సంతృప్తి చెందేలా ఇళ్ల డిజైన్

**మొదటిపేజీ తరువాయి**

జీవనోపాధికి ఇబ్బంది లేకుండా గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌కు అనుగుణంగా అర్బన్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణానికి ఇటీవలి కేబినెట్ సమావేశం ఆమోదం తెలిపిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి అధికారులతో శుక్రవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి రూపొందించిన పలు నమూనా డిజైన్లను పరిశీలించి మార్పులు, సూచనలు చేశారు. రానున్న 40 నుండి 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నిర్మాణాలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఇళ్లు కట్టడం మాత్రమే కాదు.. భవిష్యత్ తరాలకు అనుకూలంగా ఉండే విధంగా డ్రైనేజీ వ్యవస్థ, పార్కింగ్, వాణిజ్య అవసరాలు, ప్రజల జీవనశైలిని దృష్టిలో పెట్టుకుని సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. స్థానిక పరిస్థితులనుబట్టి అవసరమైతే పది అంతస్తుల వరకు భవనాలు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. హాల్, బెడ్‌రూమ్, కిచెన్, బాత్‌రూమ్ వంటి వాటి పరిమాణాల రూపకల్పనలో వాస్తు అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పేద కుటుంబాలు సంతోషంగా, ఆత్మగౌరవంతో జీవించేలా డిజైన్ ఉండాలన్నారు. పార్కింగ్‌తోపాటు షాపుల ఏర్పాటుకు కూడా అవకాశం కల్పించే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన అనంతరం డిజైన్లను ఖరారు చేసి యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించేలా రోజువారీ కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లోని ప్రతి పేద కుటుంబానికి సొంతింటి భద్రత కల్పించాలనే సంకల్పంతో దేశానికే ఆదర్శంగా నిలిచే అర్బన్ హౌసింగ్ మోడల్‌ను తమ ప్రభుత్వం తీసుకొస్తోందని మంత్రి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణకు కేంద్రం నిరంతర సహకారం

**మొదటిపేజీ తరువాయి**

సాధారణంగా సుమారు 300 కిలోవి□టర్ల దూరం ఉన్న మార్గాల్లో నడిపిస్తారని తెలిపారు. ఇంటర్‌సిటీ రైళ్లు గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయన్నారు. పట్టణాలు, నగరాల మధ్య ప్రజలు సులభంగా ప్రయాణించేందుకు ఈ రైళ్లు ఉపయోగపడతాయని తెలిపారు. ఇవి సమీప పట్టణాల్లో ఉన్నత విద్య కోసం వెళ్లే విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటాయని, ఆరోగ్యం, ఉద్యోగం, ఉపాధి కోసం ప్రయాణించే సామాన్య ప్రజలకూ ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని కిషన్ రెడ్డి తెలిపారు.

# కొత్త డిస్కమ్.. కోటి తిప్పలు!

**మొదటిపేజీ తరువాయి**

చేస్తూ దీని ఆవశ్యకతను స్క్రీన్‌ప్లే రూపంలో వివరించారు. అయితే ఆయన వాదనను మిగిలిన అన్ని వర్గాలు ముక్తకంఠంతో త్రోసిపుచ్చాయి.

**తెలంగాణ ఉద్యోగులకు డిమోషన్..: కల్వకుంట్ల కవిత**

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విచారణలో పాల్గొని ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని విద్యుత్ సంస్థలు రూ.69,742 కోట్ల నష్టాల్లో ఉంటే.. అందులో ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలే రూ.54 వేల కోట్లు ఉన్నాయి. ఈ పాపం తమదేనని ప్రభుత్వం ఎందుకు ఒప్పుకోదు? అని నిలదీశారు. కొత్త డిస్కమ్ వల్ల ప్రజలకు నయాపైసా లాభం లేదన్నారు. రైతు డిస్కమ్ ప్రమోషన్ స్కీమ్ పేరుతో తెలంగాణ ఉద్యోగులకు డిమోషన్ ఇచ్చి, ఆంధ్రా అధికారులకు మళ్లీ డబల్ ప్రమోషన్లు ఇవ్వడానికి కుట్ర జరుగుతోంది. ఇప్పటికే చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్‌తో పాటు రెడ్కో చైర్మన్ కూడా ఆంధ్రా వాళ్లే ఉన్నారు. మళ్లీ తెలంగాణ విద్యుత్ రంగాన్ని వారి చేతుల్లో పెడతారా? అని ఆమె సంచలన ఆరోపణలు చేశారు.

**రైతులను దొంగలంటారా?: జగదీష్ రెడ్డి**

కొత్త డిస్కమ్ ఆవశ్యకతను వివరిస్తూ అధికారులు వాడిన కొన్ని పదాలపై మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. వ్యవసాయం పేరిట విద్యుత్ చౌర్యం జరుగుతోందని సీఎండీ ముషారఫ్ అనడం.. అన్నదాతలను దొంగలుగా చిత్రించడమేనని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి సబ్‌స్టేషన్లు, లైన్లు











నిర్మించి విద్యుత్ వ్యవస్థను గాడిలో పెడితే.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని విచ్ఛిన్నం చేస్తోంది. అసలు ఈ డిస్కమ్ వెనుక ఉన్న మర్మమేంటో ప్రభుత్వం ఎందుకు దాస్తోంది? ఎట్టి పరిస్థితుల్లోనూ దీనికి లైసెన్స్ ఇవ్వొద్దు అని ఈఆర్‌సీ ధర్మాసనానికి ఆయన స్పష్టం చేశారు.

**అసలు స్కెచ్ ప్రైవేటీకరణే: నిరంజన్ రెడ్డి**

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం బేషజాలకు పోకుండా విజ్ఞతతో ఆలోచించి కొత్త డిస్కమ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఉన్న రెండు డిస్కమ్‌ల నుండి ఉచిత వ్యవసాయం, మిషన్ భగీరథ లాంటి రాయితీ పథకాలను వేరు చేసి ఈ కొత్త డిస్కమ్‌లో పడేస్తున్నారు. దీనివల్ల మిగిలిన రెండు డిస్కమ్‌లలో కేవలం కమర్షియల్, గృహ కనెక్షన్లే ఉంటాయి. అప్పుడు ఆ సంస్థలను ఈజీగా కార్పొరేట్ శక్తులకు ప్రైవేటీకరణ చేయడం కోసమే ఈ అంతర్గత స్కెచ్ నడుస్తోంది అని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. వ్యవసాయం ఎక్కువగా ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన ముఖ్యమంత్రే ఇలాంటి నిర్ణయం తీసుకోవడంపై పునరాలోచన చేయాలన్నారు.

**మా మద్దతు లేకుండా డిస్కమ్ నడుస్తుందా?: ఇంజనీర్ల సంఘాల అల్టిమేటం**

సంస్థలో 30 శాతం భాగస్వామ్యులమైన ఉద్యోగుల సమ్మతి, సలహాలు లేకుండా కొత్త డిస్కమ్ మనుగడ సాధ్యమా? అని తెలంగాణ ఎలక్ట్రికల్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శివాజీ నిలదీశారు. జీఓ వచ్చింది కాబట్టి ఎవరి మాట వినకుండా ఏర్పాటు చేస్తామనడం సమంజసం కాదన్నారు. 2003 విద్యుత్ చట్టం ప్రకారం ఉద్యోగుల ఆమోదం లేకుండా కొత్త డిస్కమ్ సాధ్యం కాదన్న విషయం యాజమాన్యం గుర్తుంచుకోవాలన్నారు. పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నేత రత్నాకర్ రావు, 327 యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇనుగుల శ్రీధర్, 1104 నేత సాయిబాబ, టీఆర్‌వీకేఎస్ నుండి రమేష్, ఎస్సీ, ఎస్టీ సంఘం నేత మేడి రమేష్ తదితరులు ఈఆర్‌సీ ముందు తమ అభ్యంతరాలను హోరెత్తించారు.

**వెయ్యి మందితో 29 లక్షల సర్వీసులా?**

వ్యవసాయం, మిషన్ భగీరథ, ఎత్తిపోతల పథకాలకు చెందిన దాదాపు 29.08 లక్షల కనెక్షన్లు, లక్షలాది ట్రాన్స్‌ఫార్మర్ల పర్యవేక్షణను కేవలం 1000 మంది సిబ్బందితో ఎలా నిర్వహిస్తారని ఉద్యోగ సంఘాలు ఆవేదన వ్యక్తం చేశాయి. అఘామేఘాల మీద ఏర్పాటు చేయడం వల్ల డీటీఆర్‌లకు మీటర్ల ఏర్పాటు, క్షేత్రస్థాయి నిర్వహణలో తీవ్ర అస్తవ్యస్తత నెలకొంటుందన్నారు. పూర్తిగా ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలపైనే ఆధారపడే ఈ సంస్థకు రేపు నిధులు అందకపోతే ఉద్యోగుల జీతాలు, రైతుల ఉచిత విద్యుత్ పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీ చామల కిరణ్‌రెడ్డి, రైతు నేత కోదండరెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌లు కొత్త డిస్కమ్‌కు అనుకూలంగా వాదనలు వినిపించినప్పటికీ.. ఉద్యోగులు, నిపుణుల నుంచి వ్యక్తమైన సాంకేతిక అభ్యంతరాల ముందు అవి నిలవలేకపోయాయి. బ్యూరోక్రాట్లు అల్లిన సాలీడు గూడు లాంటి ఈ విధానంపై ఈఆర్‌సీ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుందోనని విద్యుత్ రంగం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.

# సేంద్రియ ఉత్పత్తులతో ఆరోగ్యం పదిలం

**హైదరాబాద్, మే 29, సిరి న్యూస్ :**

రాష్ట్రంలో సేంద్రియ వ్యవసాయాన్ని మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందంటూ రైతులు ఆర్గానిక్ సాగుకు ముందుకు రావాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో శుక్రవారం నిర్వహించిన ఆర్గానిక్ మేళాను ఆయన సందర్శించి ప్రదర్శనలో ఏర్పాటు చేసిన వివిధ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌స్‌ను సందర్శించి రైతులతో ముచ్చటించారు. సేంద్రియ వ్యవసాయం ప్రాధాన్యత, సాగు విధానాలు, ఎదురవుతున్న సవాళ్ల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ప్రస్తుతం మనం వినియోగిస్తున్న ఆహార పదార్థాలు రసాయనాల ప్రభావంతో కలుషితమవుతున్నాయని, వాటిని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులకు కూడా ఇది ఒక కారణంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధిక దిగుబడుల కోసం అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగు మందులు వినియోగించడం వల్ల నేల సారం దెబ్బతింటోందంటూ అధికంగా రసాయన ఎరువులు వినియోగించడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భూమిని అందించలేని పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ హాస్పిటల్స్ వేగంగా విస్తరిస్తుండటానికి ప్రధాన కారణాల్లో ఆహారపు అలవాట్లు, రసాయనాల ప్రభావం కూడా ఒకటని ఆయన అభిప్రాయపడ్డారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం, ప్రజల ఆరోగ్యం రెండూ మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులు ఉత్పత్తి చేస్తున్న ఆర్గానిక్ ఉత్పత్తులకు విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతుల నుంచి వినియోగదారులు నేరుగా ఉత్పత్తులను కొనుగోలు చేయాలని సూచించారు. ప్రజలు ఎంత ఎక్కువగా ఆర్గానిక్ ఉత్పత్తులను కొనుగోలు చేస్తే అంత ఎక్కువగా రైతులు సేంద్రియ సాగు వైపు ఆకర్షితులవుతారని, తద్వారా ఆరోగ్యకరమైన వ్యవస్థ ఏర్పడుతుందని తెలిపారు. రైతులు, వినియోగదారులు, ప్రభుత్వం సమన్వయంతో పనిచేస్తేనే సమాజానికి ఆరోగ్యవంతమైన భవిష్యత్తును అందించగలమని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. అలాగే రైతులు పంట వ్యర్థాలను పొలాల్లో కాల్చకుండా వాటిని సేంద్రియ ఎరువుల తయారీలో వినియోగించాలని సూచించారు. పంట అవశేషాల దహనం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతోపాటు నేలలోని సూక్ష్మజీవులు నశిస్తాయని, ఇది భూమి సారంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని మంత్రి తెలిపారు. రైతులు పంట వ్యర్థాలను సద్వినియోగం చేసుకుంటూ సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని పిలుపునిచ్చారు.



# ఉద్యోగుల బకాయిల చెల్లింపులో రేవంత్ సర్కార్ స్పీడ్

**హైదరాబాద్, మే 29, సిరి న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో తెలంగాణ ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. ఉద్యోగుల పెండింగ్ బకాయిల చెల్లింపులో భాగంగా తొలి విడతగా రూ.2,000 కోట్ల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాల నాయకులకు ఇచ్చిన హామీ మేరకు ఈ చర్యలు చేపట్టింది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా నిధుల విడుదల ఉత్తర్వులు జారీ చేశారు. విడుదల చేసిన నిధులతో రిటైర్డ్ ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (GPF) బకాయిలను పూర్తిగా క్లియర్ చేశారు. అలాగే మే 2025 వరకు పెండింగ్‌లో ఉన్న కమ్యూటేషన్ బకాయిల చెల్లింపులను కూడా పూర్తి చేశారు. 100 రోజుల్లో మొత్తం రూ.6,000 కోట్ల బకాయిలు విడుదల చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. మిగిలిన రూ.4,000 కోట్ల చెల్లింపుల కోసం కూడా వేగంగా చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం చూపుతున్న చొరవపై ఉద్యోగ సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్, మే 29, సిరి న్యూస్:**



తెలంగాణ ఈసెట్ ఫలితాలు విడుదలయ్యాయి. మాసాబ్ ట్యాంక్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యామండలి చైర్మన్, ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి ఫలితాలను శుక్రవారం విడుదల చేశారు. మొత్తం 16,726 మంది అభ్యర్థులు (93.60 శాతం) క్వాలిఫై అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల చేస్తామని, జూలై మొదటి వారంలో తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఫీజులు గత ఏడాది మాదిరిగానే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం, ఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈనెల 15న నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్ష ఫలితాలు, విద్యార్థుల మార్కుల వివరాలు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. డిప్లొమా (పాలిటెక్నిక్), బీఎస్సీ (మ్యాథమెటిక్స్) పూర్తిచేసిన విద్యార్థులకు నేరుగా బీటెక్, బీఫార్మసీ కోర్సుల ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలు కల్పించేందుకు ఈ పరీక్షను నిర్వహిస్తున్నారు. అభ్యర్థులు తమ ఫలితాలను, ర్యాంక్ కార్డులను అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ, రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేసి స్క్రీన్‌పై ఫైనల్ ర్యాంక్‌ను చూసుకోవచ్చని ఉన్నత విద్యా మండలి అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే కొద్ది రోజుల్లోనే కేటగిరీల వారీగా కౌన్సెలింగ్ తేదీలు, సర్టిఫికెట్ వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్ల నమోదుకు సంబంధించిన షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి ప్రకటించనుంది. అడ్మిషన్ల ప్రక్రియ ముగిసే వరకు విద్యార్థులు తమ ర్యాంక్ కార్డులను, హాల్ టికెట్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు.

# మేధో తెలంగాణ కోసం కృషి

**మొదటిపేజీ తరువాయి**

కృషి చేస్తున్నదని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వివిధ పోటీ పరీక్షలలో యువత విజయం సాధించేందుకు కావలసిన మెళకువలను, శిక్షణను ఉచితంగా అందిస్తూ మేధో తెలంగాణ సాధన దిశగా పయనిస్తోందని, పోటీ పరీక్షలకు సంబంధించిన వివిధ రకాల పుస్తకాలను యువతకు అందుబాటులోకి తీసుకొస్తున్నదని చెప్పారు. పోటీ పరీక్షలలో కరెంట్ అఫైర్స్‌కు అత్యంత ప్రాధాన్యత ఉందని, 20 నుంచి 25 శాతం ప్రశ్నలు సమకాలీన వార్తలు విశేషాల మీద ఉంటాయని తెలిపారు. ఈ నేపథ్యంలో అభ్యర్థులందరూ కరెంట్ అఫైర్స్‌పై సాధికారత సాధించేందుకు 'వార్షిక 2025' పేరుతో 2025లో జరిగిన జాతీయ, అంతర్జాతీయ, ప్రాంతీయ వార్తలు, విశేషాలు, వ్యక్తులు, సంఘటనలకు సంబంధించిన సమాహారంగా పుస్తకాన్ని రూపొందించామని చెప్పారు. ఈ పుస్తకంలో రాబోయే ఎండోమెంట్స్ డిపార్టుమెంట్ ఉద్యోగాలకు సంబంధించిన భారతీయ వైదిక హైందవ విజ్ఞానం పేరుతో ప్రత్యేక సమాచారాన్ని కూడా అందించామని, కరెంట్ అఫైర్స్ మాత్రమే కాక ప్రతి పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థికి కావలసిన సాధారణ పరిజ్ఞానాన్ని, భారత రాజ్యాంగం, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, భూగోళ శాస్త్రం, భారత దేశ చరిత్ర, తెలంగాణ చరిత్ర, ఉద్యమం వంటి విశేషాలను ఎన్నిటినో ఈ పుస్తకం అందిస్తుందని పేర్కొన్నారు. ఇలాంటి పుస్తకాన్ని బీసీ స్టడీ సర్కిల్ ప్రచురించడం సంతోషదాయకమని, దీనికి సంపాదకత్వం వహించి ఈ పుస్తకాన్ని ప్రచురించిన డైరెక్టర్ మామిడి హరికృష్ణను అభినందిస్తున్నానని అన్నారు. ఉన్నత విద్యావంతులైన యువత ప్రజలకు సేవ చేయడానికి ఉన్న ఒక చక్కని మార్గం ప్రభుత్వోద్యోగం అని, సివిల్ సర్వీసెస్, గ్రూప్ పరీక్షలు, బ్యాంకింగ్, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్, పోలీస్, రైల్వే, ఉపాధ్యాయులు వంటి ఉద్యోగాల ఎంపికకు సంబంధించిన పోటీ పరీక్షల కోచింగ్ కోసం ప్రజా ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తూ అభ్యర్థులకు శిక్షణను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12 బీసి స్టడీ సర్కిల్స్ ద్వారా అందిస్తోందనీ, ఈ శిక్షణను సక్రమంగా ఉపయోగించుకుని యువత ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమంటే అది ఆ విజేతకు మాత్రమే కాక, వారి కుటుంబానికి, పుట్టిన ఊరుకి, జిల్లాకు, రాష్ట్రానికి కూడా గర్వ కారణమనీ, అలాగే ప్రభుత్వ ఉద్యోగం చేయడమంటే జాతి నిర్మాణంలో భాగస్వాములు కావడమే అని ఆయన చెప్పారు. అఖిల భారత ఉద్యోగాలను అత్యధిక సంఖ్యలో తెలంగాణ యువత సాధించాలని ప్రభుత్వం భావిస్తోందనీ, దానికోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మార్గదర్శకత్వంలో రాజీవ్ అభయ హస్తం పేరిట ప్రతి సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ, మెయిన్ పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థికి ఆర్థిక సహాయాన్ని అందిస్తూ తెలంగాణ యువత కలల్ని సాకారం చేసే ప్రయత్నం చేస్తున్నదని మంత్రి పొన్నం గుర్తు చేశారు.

## సివిల్స్ అభ్యర్థులకు ఉచిత ఓరియంటేషన్ ప్రోగ్రాం

**హైదరాబాద్, మే 29, సిరి న్యూస్:**

తన స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా సుపరిపాలన, ప్రజా సేవల మెరుగుదల లక్ష్యంగా సివిల్ సర్వీసెస్ అభ్యర్థుల కోసం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఒక వారపు ఉచిత ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని సివిల్ సర్వీసెస్, గ్రూప్ 1 పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించారు. జూన్ 2వ తేదీ నుండి ఈ ఓరియంటేషన్ ప్రారంభమవుతుంది. ప్రతి రోజూ మూడు గంటలపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, నిపుణులు, సీనియర్ అధికారులు మార్గదర్శకత్వం చేస్తారు. కార్యక్రమంలో ప్రధానంగా పరీక్షా వ్యూహాలు, ప్రణాళిక, వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్, నైతిక విలువలు నాయకత్వ లక్షణాలు, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, కెరీర్ మార్గదర్శకత్వం చేస్తారు. అయితే బోర్డింగ్, లాడ్జింగ్ సదుపాయాలు కల్పించరు. ఆసక్తి గల అభ్యర్థులు తమ సీవీ/బయోడేటాను ctsmcrhrdit24@gmail.com కు పంపి నమోదు చేసుకోవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో ప్రజా సేవా స్ఫూర్తిని పెంపొందించి, రాష్ట్రం, దేశానికి సమర్థులు, నిబద్ధత కలిగిన ప్రజా సేవకులను తయారు చేయాలనే సంస్థ సంకల్పాన్ని ప్రతిబింబిస్తోంది.


## ప్రజలు మార్పును కోరుకుంటున్నారు

- **బీజేపీ చీఫ్ రామచందర్‌రావు**

**సూర్యాపేట, మే 29, సిరి న్యూస్ :**



దేశమే ప్రథమం (నేషన్ ఫస్ట్) అనే సిద్ధాంతంతో పార్టీని బలోపేతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సూర్యాపేట లో శుక్రవారం జరిగిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. నక్సలైట్లు, జిహాదీల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల బలిదానాల వల్లే నేడు దేశంలో అత్యధిక రాష్ట్రాల్లో ఎన్డీయే ప్రభుత్వాలు కొలువుదీరాయని చెప్పారు. తెలంగాణలో కూడా ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎనిమిది మంది ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలతో బీజేపీ బలమైన శక్తిగా ఎదిగిందని గుర్తు చేశారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణ అంతటా బీజేపీ జెండా ఎగురుతుందంటూ కార్యకర్తలు అంకితభావంతో పార్టీని ముందుకు తీసుకెళ్లాలని రామచందర్ రావు దిశానిర్దేశం చేశారు. గత 12 ఏళ్లలో నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి సుమారు రూ.13 లక్షల కోట్లను కేటాయించిందన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ, వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ, ములుగు సమ్మక్కసారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, బీబీనగర్ ఎయిమ్స్, జాతీయ రహదారుల విస్తరణ, హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్, మెట్రో విస్తరణ, ఎంఎంటీఎస్ సేవలు అన్నీ మోదీ చొరవ వల్లే సాధ్యమయ్యాయని గుర్తుచేశారు. కాగా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. గత బీఆర్ఎస్ పాలనలో అన్యాయం జరగగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కమీషన్ల కోసమే పనిచేస్తోందని విమర్శించారు. అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయాయన్నారు. ముఖ్యంగా నల్లగొండ, సూర్యాపేట జిల్లా□లోని మంత్రులు రైతులకు ఏమీ చేయలేకపోతున్నారని దుయ్యబట్టారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేక, లారీలు, టార్పాలిన్లు అందుబాటులో లేక అన్నదాత పడుతున్న బాధ వర్ణనాతీతమని రామచందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, తేమ పేరుతో కోతలు విధిస్తూ మిల్లర్లతో కుమ్మక్కవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైందని విమర్శించారు. బీజేపీ రైతు గోస బీజేపీ భరోసా యాత్రతోనే ప్రభుత్వం కదిలిందన్నారు. కేంద్రం అన్ని రకాలుగా నిధులను రీయింబర్స్ చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తోందని, తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రామచందర్‌రావు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## 5 నుంచి చేనేత, వస్త్రాల ఎగ్జిబిషన్

- **హైటెక్స్‌లో 'థ్రెడ్ పోచంపల్లి'**
- **యాదాద్రి-భువనగిరి జిల్లా పర్యాటకం కోసం..**

**హైదరాబాద్, మే 29, సిరి న్యూస్ :**

యాదాద్రిభువనగిరి జిల్లాకు చెందిన గొప్ప సాంస్కృతిక వస్త్రాలు(పోచంపల్లి) థ్రెడ్ పోచంపల్లి పేరుతో హైదరాబాద్ నగర నడిబొడ్డుకు రానున్నాయి. చైతన్యవంతమైన నగర వినియోగదారులకు, గ్రామీణ చేతివృత్తి కళాకారులకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చేందుకు మూడు రోజులపాటు ఒక అద్భుతమైన ప్రదర్శన నిర్వహించనున్నారు. వందకు పైగా ప్రత్యేకమైన స్టాల్స్‌తో ఈ కార్యక్రమం ఈ ప్రాంత నేత కార్మికులు, తయారీదారుల నుండి నేరుగా లభించే అసలైన చేనేత వస్త్రాలు, చీరలు, సమకాలీన దుస్తుల కోసం ఒక ఖచ్చితమైన మార్కెట్‌గా నిలుస్తుంది. కేవలం ఒక రిటైల్ ప్రదర్శనకు అతీతంగా ఈ కార్యక్రమం ఒక సజీవ సాంస్కృతిక పర్యావరణ వ్యవస్థగా పనిచేస్తుంది. సందర్శకులు నేత కార్మికుల నుండి నేరుగా సంప్రదాయ వస్త్రాలు, దుస్తులను కొనుగోలు చేయవచ్చు, సంప్రదాయ మగ్గాల ప్రత్యక్ష ప్రదర్శనలను చూడవచ్చు. క్లిష్టమైన టైఅండ్ డై, నేత ప్రక్రియను నేర్చుకోవచ్చు. యాదాద్రిభువనగిరి జిల్లా నివాసితులు రూపొందించిన స్థానిక వంటకాలను ఆస్వాదించవచ్చు. జూన్‌లో జరగబోవు ఈ ప్రదర్శనను కేవలం ఒక ప్రత్యేక పాప్‌అప్‌గా కాకుండా విస్తృత యాదాద్రిభువనగిరి జిల్లాకు సుస్థిర పర్యాటకం కోసం ఒక అధికారిక ప్రారంభ స్థానంగా రూపొందించారు. హైదరాబాద్ నుండి వచ్చే పర్యాటకులు, ఔత్సాహికులు, నగరం నుండి కేవలం రెండు గంటల దూరంలో ఉన్న పోచంపల్లికి తమ తదుపరి వారాంతపు రోడ్ ట్రిప్‌ను ప్లాన్ చేసుకునేందుకు వీలుగా కొత్త అనుభవ సర్క్యూట్‌లు అందించనున్నారు.

తేదీలు: జూన్ 57

వివరాలు: యాదాద్రిభువనగిరి జిల్లా చేనేత, వస్త్రాలు, హస్తకళలు, వంటకాల కోసం వందకు పైగా స్టాల్స్.

వేదిక: హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, హైదరాబాద్.

# రూ.25 లక్షల సుపారీ..

- **హిట్ అండ్ రన్‌గా న్యాయవాది హత్య స్కెచ్.!**
- **మొయినుద్దీన్ హత్య కేసులో కీలక మలుపు**
- **రాజకీయ నేత, కుమారుడితో పాటు ఆరుగురు అరెస్ట్**
- **భూ వివాదాల నేపథ్యంలో రూ.25 లక్షల సుపారీ**
- **హిట్ అండ్ రన్‌గా చూపించి పక్కా ప్లాన్‌తో హత్య**

**హైసరాబాద్ మే,29, సిరి న్యూస్:**

: హైదరాబాద్ నగరాన్ని తీవ్రంగా కుదిపేసిన ప్రముఖ న్యాయవాది అడ్వకేట్ ఖాజా మొయిజుద్దీన్ హత్య కేసులో పోలీసులు సంచలన విషయాలను బయటపెట్టారు. చాలా కాలంగా కొనసాగుతున్న వక్ఫ్ ఆస్తుల వివాదాలు, కోర్టు కేసులు , వ్యక్తిగత కక్షల వల్లే ఈ ఘోర హత్య జరిగినట్లు దర్యాప్తులో తేలింది. నిందితులు ఎవరికీ అనుమానం రాకుండా పక్కా ప్రణాళికతో, కాంట్రాక్ట్ కిల్లింగ్ (సుపారీ) రూపంలో ఈ హత్యాకాండను అమలు చేసినట్లు పోలీసులు అధికారికంగా వెల్లడించారు.

గత మే 23వ తేదీ ఉదయం సుమారు 5:45 గంటల సమయంలో, అడ్వకేట్ ఖాజా మొయిజుద్దీన్ తన రోజువారీ అలవాటు ప్రకారం స్విమ్మింగ్‌కు వెళ్లేందుకు మాసాబ్‌ట్యాంక్‌లోని తన నివాసం నుంచి బయటకు వచ్చారు. ఆయన ఇంటి ముందు పార్క్ చేసిన తన వాహనం వైపు వెళ్తుండగా, ముందే అక్కడ పొంచి ఉన్న నెంబర్ ప్లేట్లు లేని ఒక ఆకుపచ్చ రంగు మహీంద్రా స్కార్పియో వాహనం వేగంగా వచ్చి ఆయనను ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు మొయిజుద్దీన్ దాదాపు 10 మీటర్ల దూరం ఎగిరిపడి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆయనను చికిత్స నిమిత్తం మహావీర్ ఆసుపత్రికి, ఆపై అబిడ్స్‌లోని ఉదయ్ ఓమ్ని ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. చికిత్స పొందుతూ ఆయన ప్రాణాలు విడిచారు. తొలుత నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో ప్రమాద కేసుగా నమోదైన ఈ ఘటన, దర్యాప్తు తర్వాత హత్య కేసుగా రూపాంతరం చెందింది.

ఈ కేసు దర్యాప్తులో పోలీసులకు లభించిన సీసీటీవీ (CCTV) ఫుటేజ్ అత్యంత కీలకంగా మారింది. నిందితుల స్కార్పియో వాహనం ముందుగానే బాధితుడి ఇంటి వద్ద వేచి ఉండి, ఆయన రాగానే టార్గెట్ చేసి ఢీకొట్టిన దృశ్యాలు అందులో స్పష్టంగా రికార్డయ్యాయి. ఘటన అనంతరం నిందితులు పంచవటి లాడ్జ్, సికింద్రాబాద్ , నారాయణగూడలోని మెహ్ఫిల్ హోటల్ పరిసరాల గుండా పారిపోయినట్లు సీసీటీవీ ఆధారాల ద్వారా పోలీసులు గుర్తించారు. నిందితులు ఈ హత్య కోసం 2026 జనవరి నెల నుంచే అడ్వకేట్ మొయిజుద్దీన్ ఇల్లు, ఆయన తిరిగే ప్రదేశాలపై నిరంతరం నిఘా ఉంచి, పక్కాగా రెక్కీ నిర్వహించినట్లు దర్యాప్తులో తేలింది.

ప్రధాన నిందితుడు ముజాహిద్ ఆలమ్ ఖాన్ అలియాస్ బాబా కుటుంబానికి, అడ్వకేట్ ఖాజా మొయిజుద్దీన్‌కు మధ్య మలక్‌పేట్, లక్డీకాపూల్ ప్రాంతాల్లోని వక్ఫ్ ఆస్తులకు సంబంధించి పలు సివిల్, క్రిమినల్ , వక్ఫ్ ట్రైబ్యునల్ కేసులు నడుస్తున్నాయి. ఈ కోర్టు కేసుల్లో మొయిజుద్దీన్ చురుకుగా వ్యవహరిస్తూ తమకు వరుస పరాజయాలు ఎదురయ్యేలా చేస్తుండటంతో ముజాహిద్ ఆలమ్ ఖాన్, అతని తండ్రి మహబూబ్ ఆలమ్ ఖాన్ కక్ష పెంచుకున్నారు. ఎలాగైనా ఆయనను అంతమొందించాలని రూ.15 లక్షల భారీ మొత్తాన్ని సుపారీగా నిర్ణయించారు. ఇందులో భాగంగానే తమ సన్నిహితుల ద్వారా సుపారీ కిల్లర్ కిషన్‌ను, అతని ద్వారా వినయ్, స్టంట్ మాస్టర్ అభిజీత్, విక్రమ్ తదితరులను రంగంలోకి దించారు. హత్యకు వాడిన స్కార్పియో కారు కొనుగోలు కోసం ముజాహిద్ ఆలమ్ ఖాన్ రూ.2 లక్షల అడ్వాన్స్ కూడా ఇచ్చినట్లు పోలీసులు కనుగొన్నారు.

సాంకేతిక ఆధారాలు, మొబైల్ లొకేషన్ల సాయంతో పోలీసులు మొదట ప్రధాన నిందితుడైన కిషన్ అలియాస్ పప్పును హర్యానాలోని పానిపట్‌లో మే 27న అరెస్టు చేశారు. అతడిని విచారించగా ఈ నెట్‌వర్క్ మొత్తం బయటపడింది. దాని ఆధారంగా ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగి ప్రధాన కుట్రదారు ముజాహిద్ ఆలమ్ ఖాన్ (A1), అతని తండ్రి మహబూబ్ ఆలమ్ ఖాన్ (A2), కారు నడిపిన అభిజీత్ (A4), ప్లాన్ వేసిన దిఘన్ వినయ్ (A5)తో పాటు విక్రమ్ ఆదిత్య (A8), మనిదీప్ (A10)లను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి హత్యకు వాడిన స్కార్పియో వాహనంతో పాటు రూ.10.10 లక్షల నగదు, పలు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అబిడ్స్ ఏసీపీ పి. ప్రవీణ్ కుమార్ పర్యవేక్షణలో నాంపల్లి పోలీసులు ఈ కేసులో పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు ముమ్మరం చేశారు.

## లారీ ఢీకొని ముగ్గురు కర్ణాటక వాసుల మృతి

- **వనపర్తి జిల్లాలో ప్రమాదం**

**వనపర్తి, మే 29, సిరి న్యూస్;**



జాతీయ రహదారిపై అతివేగంగా వచ్చిన ఓ లారీ బీభత్సం సృష్టించడంతో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం ముమ్మల్లపల్లి వద్ద చోటుచేసుకుంది. కొత్తకోట సీఐ రాంబాబు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రానికి చెందిన కొందరు బొలేరో వాహనంలో ప్రయాణిస్తున్నారు. ముమ్మల్లపల్లి వద్దకు రాగానే వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఓ లారీ, బొలేరోను బలంగా ఢీకొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న ఒకరు తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే చనిపోయారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ చికిత్స పొందుతూ ఇద్దరూ మృతిచెందారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని, లారీ డ్రైవర్పై కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను ప్రభుత్వ హాస్పిటల్కి తరలించామని తెలిపారు.

## ఎక్కడా ధాన్యం కొనుగోళ్లు లేవు

**హైదరాబాద్,మే 29, సిరి న్యూస్:**

రాష్ట్రంలో రైతాంగం పడుతున్న బాధలు తెలుసుకునేందుకు 'రైతు గోస - బీజేపీ భరోసా' పేరుతో యాత్ర చేపట్టామని అసెంబ్లీలో బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. నాలుగు రోజుల పా టు అనేక జిల్లాల్లో పర్యటించి.. రైతాంగం ఆర్తనాదాలు విన్నామని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్లు 80 శాతం పూర్తి అయ్యాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పా రని.. కానీ తాము చేసిన ఈ యాత్రలో 80 శాతం ధాన్యం కుప్పలు పేరుకుపోయి కనిపించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ పోరాటం చేయగానే.. ప్రభుత్వం సమీక్షలు, జిల్లాల్లో కల్లాల బాట పడు తుందని ఆరోపించారు. ఇవే సమీక్షలు, పర్యటనలు మంత్రులు ముందే చేస్తే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అడ్మినిస్ట్రేషన్పై కంట్రోల్ లేదని మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో దోపిడి రాజ్యం నడుస్తోందని విమర్శించారు. రైతుల వద్ద ధాన్యాన్ని కేంద్రం కొనుగోలు చేయలేకపోతే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయలేదా అని ప్రశ్నించారు. హైదరాబాద్లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏలేటి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఇసుక, సిమెంట్ లారీలను ముందే ఆపి ధాన్యం సేకరణ ఎందుకు చేయలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రైతులే గన్నీ బ్యాగులు కొనే పరిస్థితి లేదన్నారు. లారీ, హమాలీల ఖర్చు రైతులే చెల్లిస్తు న్నారని తద్వారా రైతాంగం శ్రమను ఈ విధంగా దోపిడీ చేస్తున్నారని చెప్పారు. చివరి గింజ వరకు కొనే బాధ్యత నాదని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ధాన్యం కొనుగోలు చేతకాకపోతే ముఖ్యమంత్రి పీఠం నుంచి దిగిపోమ్మని గత సీఎం కేసీఆర్ను డిమాండ్ చేసిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం ఎందుకు కొనుగోలు చేయడం లేదని సందేహం వ్యక్తం చేశారు. గద్దెనెక్కగానే రేవంత్ రెడ్డి గద్దలా మారిపోయారంటూ తెలంగాణ ముఖ్యమంత్రిపై నిప్పులు చెరిగారు. ఓటు బ్యాంకు కోసమే రైతులను వాడు కుంటున్నారని పేర్కొన్నారు. కేంద్రం ఇచ్చిన యూరియాను కూడా సక్రమంగా ఇవ్వకుండా యాప్ పేరుతో రైతులను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## విగ్రహాల ప్రతిష్ఠాపనలో ఇబ్బందులుండొద్దు

- **నిబంధనలకు విరుద్ధమైతే ముందే నోటీసులివ్వాలి**
- **సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**హైదరాబాద్, మే 29, సిరి న్యూస్:**



మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠాపనలో ఎదురవుతున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని షెడ్యూల్డ్ కులాల, తెగల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. మహనీయుల విగ్రహాలు కేవలం శిల్పాలు కావని, అవి సామాజిక చైతన్యానికి, స్వాభిమానానికి, రాజ్యాంగ విలువలకు ప్రతీకలని పేర్కొన్నారు. హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల పరిధిలో మహనీయుల విగ్రహాల ప్రతిష్ఠాపనలో ఎదురవుతున్న ఇబ్బందులపై సచివాలయంలో శుక్రవారం మంత్రి అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో దళిత సంఘాల ప్రతినిధులు, యువకులు, ప్రజా సంఘాల నాయకులు విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి ఎదురవుతున్న స్థల సమస్యలు, అనుమతుల జాప్యం, స్థానికంగా తలెత్తుతున్న అభ్యంతరాలు, పోలీసు అనుమతులు, రెవెన్యూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై మంత్రి అడ్లూరి మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను గ్రామస్థాయి నుంచి యువతలోకి తీసుకెళ్లే ప్రక్రియలో విగ్రహాల ప్రతిష్ఠాపనకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రజల భావోద్వేగాలకు సంబంధించిన అంశాలలో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో యాత్ర' దేశంలో సామాజిక ఐక్యత, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం లక్ష్యాలతో సాగిందన్నారు. విగ్రహాల ప్రతిష్ఠాపనలో అనవసర జాప్యం జరగకుండా కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు, జీహెచఎంసీ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను చట్టబద్ధంగా, సామరస్యపూర్వకంగా పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా లేని స్థలాల విషయంలో ముందుగానే సంబంధిత సంఘాలకు నోటీసులు ఇవ్వాలన్నారు. చివరి నిమిషంలో అభ్యంతరాలు వ్యక్తం చేయడం వల్ల ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, దళిత సంఘాలతో చర్చించి ముందస్తు పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనవసరంగా దళిత సంఘాల నాయకులపై కేసుల నమోదు సరికాదని మంత్రి స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంపైనే ప్రధాన దృష్టి పెట్టాలని, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల మనోభావాలను గౌరవించాలని సూచించారు. ఎక్కడైనా వివాదాస్పద పరిస్థితులు నెలకొంటే ప్రభుత్వ దృష్టికి తేవాలన్నారు. మహనీయుల ఆశయాల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని మంత్రి స్పష్టం చేశారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (వెల్ఫేర్) సబ్యసాచి ఘోష్, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనోజ్ చౌదరి, ఉప్పల్ డీసీపీ సురేష్ కుమార్, హైదరాబాద్ డీసీపీ 2 కాజల్, అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రారెడ్డి, ఏసీఎల్‌బీ జి. జితేందర్ రెడ్డి, ఎస్సీడీడీ వీసీ అండ్ ఎండీ (ఎఫఏసీ) హనుమంత్ నాయక్, ఎస్సీడీడీ డిప్యూటీ డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, రామారావు, జీహెచఎంసీ అదనపు కమిషనర్ సంతోష్, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ వికాస్ మహాతో, ఎల్బీనగర్ సీపీ శ్రీనివాస్ యాదవ్, సైబరాబాద్ ఎస్‌బీ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర, ఓఎస్డీ వై.జే.విజయ్ కుమార్ తదితరులతోపాటు ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు దొమ్మాటి సుదర్శన్‌బాబు, మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రాంప్రసాద్, కళానిధి మాస్టర్ జీ, నల్ల సూర్యప్రకాశ్, సొసైటీ ఫర్ సోషల్ జస్టిస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జీటీ శేఖర్, ఆల్ ఇండియా ఎస్సీ/ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నాను, జి.బి.శ్యామ్ రావు, డాక్టర్ అంబేద్కర్ అండ్ జగ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వీకర్ సెక్షన్ అసోసియేషన్ (ఆదర్శ్‌నగర్) తాలూకా అనిల్, ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ కుర్మల్‌గూడ నాయకులు సంగం మహేష్, కుర్మ మహేందర్, రాపాక అశోక్ తదితర దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యేలు జమీందార్లలా మారొద్దు

# పార్టీ కోసం పనిచేయాల్సిందే

**హైదరాబాద్, మే29, సిరి న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాప్రతినిధులు, మంత్రుల తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పార్టీ కోసం కష్టపడే విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేస్తూనే, క్షేత్రస్థాయిలో కొంతమంది ఎమ్మెల్యేల ప్రవర్తనపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ క్యాడర్ అంతా సోషల్ మీడియా వారియర్లుగా మారి, ప్రాణాలకు తెగించి పార్టీ కోసం పనిచేశారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక కొన్ని నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు 'జమీందార్లు'గా తయారయ్యారని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సదరు ఎమ్మెల్యేలు సోషల్ మీడియాలో కేవలం తమ వ్యక్తిగత ప్రచారం తప్ప.. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను అస్సలు ప్రచారం చేయనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మారాలని, సోషల్ మీడియాను ఎలా ఉపయోగించాలనే అంశంపై ఎమ్మెల్యేలందరికీ ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు.పార్టీ అధికారంలోకి రావడానికి కారణమైన కార్యకర్తలను, క్యాడర్‌ను ప్రజాప్రతినిధులు విస్మరించకూడదని సీఎం హెచ్చరించారు. "పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కచ్చితంగా పనిచేయాల్సిందే. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు... ఇలా ప్రతి ఒక్కరూ పార్టీ కార్యక్రమాల్లో తప్పనిసరిగా పాల్గొనాలి. ఇందులో నాతో పాటు ఎవరికీ ఎలాంటి మినహాయింపులు లేవు" అని రేవంత్ రెడ్డి కరాఖండిగా తేల్చి చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.ఇకపై ఇన్చార్జ్ మంత్రులు ప్రతి 10 రోజులకు ఒక రోజును పూర్తిగా పార్టీ కార్యక్రమాల కోసమే కేటాయించాలని, నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి కార్యకర్తలను కలవాలని సీఎం ఆదేశించారు. కేవలం మంత్రులకే కాకుండా తనకు కూడా ఈ రూల్ వర్తిస్తుందని చెబుతూ.. తాను కూడా ప్రతి 10 రోజులకు ఒకసారి క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను కలుస్తానని, నెలలో మూడు రోజులు కేవలం కార్యకర్తల కోసమే సమయం ఇస్తానని రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీంతో పాటు రాబోయే రోజుల్లో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలసలు పోయిన కాంగ్రెస్ అనుకూల ఓటర్ల ఓట్లు తొలగిపోకుండా (డిలీట్ కాకుండా) చాలా జాగ్రత్త పడాలని పార్టీ నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# గీతంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ..

## ఐఐటీ, ఐఐఎస్సీ, బార్క్ నిపుణులతో మూడు రోజుల కార్యక్రమం

GITAM
DEEMED TO BE UNIVERSITY

**రామచంద్రపురం,(పటాన్చెరు), మే 29, (సిరి న్యూస్):**

భౌతికశాస్త్ర బోధనను మరింత సులభంగా, ఆసక్తికరంగా మార్చేందుకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల కోసం మూడు రోజుల రెసిడెన్షియల్ వృత్తి వికాస కార్యక్రమం (ఆర్‌పీడీపీ)ను జూన్ 1 నుంచి 3వ తేదీ వరకు నిర్వహించనున్నారు.గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ భౌతికశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, ఇండియన్ ఫిజిక్స్ అసోసియేషన్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భావనాత్మక అవగాహన, ప్రయోగాత్మక బోధన, ఆధునిక విద్యా సాధనాల వినియోగంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు.విద్యుదయస్కాంత సిద్ధాంతం, ఫోటోనిక్స్, క్వాంటం కంప్యూటింగ్, సూపర్ కండక్టివిటీ, అణు వికిరణం, తక్కువ ఖర్చుతో చేసే ప్రయోగాలు, ఐసీటీ ఆధారిత బోధన వంటి అంశాలపై నిపుణులు అవగాహన కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో గీతం సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ ఎస్. అనంత రామకృష్ణ, ఐఐటీ మద్రాస్‌కు చెందిన ప్రొఫెసర్ టి.ఎస్. నటరాజన్, ఐఐఎస్సీ బెంగళూరుకు చెందిన ప్రొఫెసర్ విబోర్ సింగ్, బాబా అణు శక్తి సంస్థ పూర్వ శాస్త్రవేత్త ప్రొఫెసర్ జి.ఎ. రామారావు తదితరులు పాల్గొంటారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ జి. సాయిప్రీతి, డాక్టర్ టి. విశ్వం సమన్వయం చేస్తున్నారు. ఆసక్తి గల వారు షామాబీ (77802 74121), గోపీకృష్ణ (87120 18815)లను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

# పెద్దకంజర్లలో ఆలయాల అభివృద్ధికి కృషి..

## పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మూడు నెలల్లో నిర్మాణాలు పూర్తి చేస్తామని హామీ



**రామచంద్రపురం,(పటాన్చెరు), మే 29, (సిరి న్యూస్):**

ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని పెద్దకంజర్ల గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం, శ్రీ బీరప్ప స్వామి దేవాలయాల పనులను త్వరిత గతిన పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.శుక్రవారం గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆలయ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఇప్పటికే ఆలయ నిర్మాణాల కోసం రూ.10 లక్షల విరాళం అందించినట్లు తెలిపారు. మరో మూడు నెలల్లో పనులు పూర్తయ్యేలా రూ.40 లక్షల అదనపు సహాయం అందించనున్నట్లు వెల్లడించారు.ప్రజల్లో ఆధ్యాత్మిక భావన పెంపొందించడమే లక్ష్యంగా దేవాలయాలు, మసీదులు, ఆశూర్‌ఖానాలు, చర్చిల నిర్మాణాలకు కూడా సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని చెప్పారు.అదేవిధంగా ఐనోలు గ్రామ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ సమస్యలను నివేదిక రూపంలో అందించాలని కోరుతూ, త్వరలో గ్రామ పర్యటన చేసి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, అంతిరెడ్డి, శ్రీనివాస్, దుర్గారెడ్డి, హరీష్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు శివారెడ్డి, సల్మాన్ ఖాన్, నసీమా బేగం, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..



**రామాయంపేట, మే 29 సిరి న్యూస్)**

మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసినట్లు లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ నవీన్ గౌడ్ తెలిపారు.రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి పద్మ మరియు దోమకొండ భాను ప్రసాద్ కు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం అందించడం జరిగిందని తెలిపారు.మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు చొరవ మరియు సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఈ ఆర్థిక సహాయం మంజూరైంది. శుక్రవారం నాడు బాధిత ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను బిజెపి నాయకులు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఆపద సమయంలో ఆదుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు, లక్ష్మాపూర్ సర్పంచ్ నవీన్ గౌడ్, భూత్ అధ్యక్షులు రావుల బాలరాజ్, సిద్ద రాములు, మహిపాల్, మహేష్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రైతుల పేరు చెప్పి రాజకీయం చేస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు





- **బి ఆర్ఎస్ నాయకుల పై మండిపడ్డ ఆవుల రాజిరెడ్డి**
- **రైతుల పైన కపట ప్రేమ చూపిస్తున్న సునీత లక్ష్మారెడ్డి**

**వెల్దుర్తి, మే 29,(సిరి న్యూస్ )**

వెల్దుర్తి మండలంలోని పలు రైస్ మిల్లు గోదాంలను డిఎస్ఓ డిఎం అలాగే రెవెన్యూ ఇన్స్పెక్టర్ తో కలిసి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఈరోజు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం పది రోజుల్లో కొనుగోలు మొత్తం పూర్తవుతుందని రైతులు ఎవరు అధైర్య పడవద్దు అని తడిసిన ప్రతి గింజను కూడా ప్రభుత్వమే కొంటుంది అని వారు రైతులకు సూచించారు. అనంతరం వారు ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో మీడియా సమావేశం నిర్వహించి అకాల వర్షం వల్ల తడిసిన ఒడ్ల ను చూసి కన్నీటి పర్వతమైన రైతులకు అండగా ఉండ వలసిన బి ఆర్ ఎస్ నాయకులు నర్సాపూర్ శాసనసభ్యులు సునీత రెడ్డి కనీసం పదిమంది రైతులేకుండా కేవలం బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో రోడ్డుపై బైఠాయించడం విడ్డూరం అని హేళన చేశారు. నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత రెడ్డికి కేవలం కావాల్సింది ప్రోటోకాల్ అనునిత్యం అధికారులు ఆమె చుట్టే ఉండాలని చూస్తుంది తప్ప ఆమె ప్రజలకు చేసింది ఏమీ లేదని వారు ఎద్దేవ చేశారు. గత బి ఆర్ యస్ ప్రభుత్వంలో కొనుగోలు కేంద్రాల్లో ఎప్పుడు కూడా జాప్యం కాలేదా అని వారు ప్రశ్నించారు? అప్పుడు మీలాగా మేము కూడా రోడ్లపై ధర్నా చేశామా అని వారు ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని రైతులకు రుణమాఫీ అలాగే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, అంతేకాకుండా జూన్ రెండున కొత్త పెన్షన్లు కూడా ఇస్తున్నామని వారు చెప్పారు. రైతులు అధైర్య పడొద్దు అని కచ్చితంగా ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వెనువెంటనే ఖాతాల్లో రూపాయిలు కూడా జమవుతున్నాయని వారు అన్నారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే మా ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మండ్లు ఎక్కువ ఇచ్చాము అని గర్వంగా చెప్పుకుంటున్నామని ఒకవేళ మీరు ఎన్ని ఇచ్చారో ఒకసారి ఆత్మ విమర్శన చేసుకోవాలని కనీసం రేషన్ కార్డు ఇయ్యని ప్రభుత్వం మీదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి నాయకులు తలారి మల్లేష్, కిష్టా గౌడ్, ప్రభాకర్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల భవిష్యత్తుకు బాటలు

**గుమ్మడిదల, మే 29( సిరి న్యూస్):**





పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలోని వెలుగు కార్యాలయంలో 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కార్యక్రమంను మండల అంగన్‌వాడీ ఇన్‌చార్జి కవిత ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తో పాటు కౌన్సిలర్లు జ్యోతి ప్రజ్జులన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి పూర్వ ప్రాథమిక విద్య ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ మధుకర్ ఆధ్వర్యంలో గర్భిణులకు తొలి 1000 రోజుల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భధారణ ప్రారంభం నుంచి చిన్నారి రెండేళ్లు పూర్తయ్యే వరకు ఉండే కాలం ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అత్యంత కీలకమని వివరించారు. ఈ సమయంలో పోషకాహారం, క్రమం తప్పని వైద్య పరీక్షలు, తల్లి–శిశు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, వార్డు కౌన్సిలర్లు ఆకుల మాధవి, చూర్ణం చక్రపాణి, సద్ది జయపాల్ రెడ్డి, నాయకులు వెంకట్రాం రెడ్డి, మహేష్, అంగన్‌వాడీ టీచర్లు పోచమ్మ, పుష్పమ్మ, శైలజ, మంగమ్మ, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాలపై పాస్పోర్ట్స్ దాడులు

**కొల్చారం, మే 29,(సిరి న్యూస్)**






శుక్రవారం కూల్చారం మండలంలోని ఫర్టిలైజర్ దుకాణదారుల షాపులను మండల్ టాస్క్ ఫోర్స్ కమిటీ తనిఖీ చేయడం జరిగింది. ఈ టాస్క్ ఫోర్స్ కమిటీ నందు తహసిల్దార్. సీఐ ఏడిఏ లు సభ్యులుగా ఉన్నారు. ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాలను దుర్గ భవాని, మల్లికార్జున ఫర్టిలైజర్స్ షాపుల నందు విత్తనాలు ,ఎరువులు, పురుగుమందుల రిజిస్టర్స్ కమిటీ సభ్యులు తనిఖీ చేయడం జరిగింది . ఈ సందర్భంలో ఏ డి ఏ మాట్లాడుతూ రైతులకు మంచి నాణ్యమైన విత్తనాలను, పురుగుమందులను సకాలంలో అందించవలసిందిగా డీలర్స్ కు సూచనలు తెలిపారు. ఏఎస్ఐ మాట్లాడుతూ నకిలీ విత్తనాలను అమ్మిన ఎడల చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి డీలరు రోజువారి క్రయవిక్రయాలను రిజిస్టర్లో పొందుపరచాలి. స్టాక్ బోర్డును కనిపించే విధంగా ప్రదర్శించాలి, అధిక ధరలకు అమ్మిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ, శ్వేత పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతకు వేదిక స్త్రీ శక్తి భవనం





- **జిల్లా కేంద్రంలో రూ. 5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం.**
- **నాణ్యత విషయంలో ఎలాంటి రాజీకి తావులేదు.**
- **మహిళల శిక్షణకు, ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఈ భవనాన్ని వినియోగించాలి.**
- **మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**

**మెదక్ మే,29(సిరిన్యూస్)**

తెలంగాణలో మహిళా సాధికారతకు వేదికగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని. ధ్యాన్చంద్ చౌరస్తా దగ్గర ఉన్న గాంధీనగర్ ఏరియాలో నిర్మాణం తుది దశకు చేరుకుందన్నారు.ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనుల సంబంధిత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఈ.ఈ నరసింహులు తో కలిసి పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రూ. 5 కోట్లతో మంజూరై ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణం చేపట్టి తుది దశకు చేరుకుందని ఇంకా మిగిలి ఉన్న పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని, మహిళల శిక్షణకు, ఉత్పత్తుల మార్కెటింగ్‌కు ఈ భవనాన్ని ఉపయోగపడేలా తీర్చిదిద్దాలని ఆదేశించారు.ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణంలో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. భవన నిర్మాణ ప్లాన్లు, గదుల నిర్మాణం, మౌలిక వసతుల పనులను పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతిని ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తుల ప్రదర్శన, మార్కెటింగ్ కార్యకలాపాలకు ఉపయోగపడే విధంగా భవనాన్ని తీర్చిదిద్దాలని సూచించారు. ఈ పరిశీలనలో పంచాయతీ రాజ్ ఈఈనరసింహులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట ఎరువుగా జీలుగా విత్తనాల ప్రాధాన్యత

- **50 శాతం సబ్సిడీపై జీలుగా విత్తనాల పంపిణీ ప్రారంభం**

**గుమ్మడిదల, మే 29( సిరి న్యూస్ ):**



జీలుగా పంటను పచ్చిరొట్ట ఎరువుగా వినియోగించడం వల్ల భూసారం గణనీయంగా పెరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి కే. శివప్రసాద్ తెలిపారు. వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగా విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని గుమ్మడిదల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జీలుగా విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ, జీలుగా పంటను పచ్చిరొట్ట ఎరువుగా వినియోగించడం వల్ల భూసారం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. దీనివల్ల సాగు చేసే పంటలకు మెరుగైన దిగుబడులు లభించడంతో పాటు రైతులకు ఆర్థికంగా కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సబ్సిడీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జీలుగా విత్తనాలు క్వింటాల్ ధర రూ.16,350 కాగా, ప్రభుత్వం 50 శాతం రాయితీ అందిస్తున్నందున రైతులు కేవలం రూ.8,175 చెల్లించి పొందవచ్చని వెల్లడించారు. 30 కిలోల బస్తా ధర రూ.2,452.50గా నిర్ణయించబడిందని తెలిపారు. ఒక బస్తా విత్తనాలు సుమారు రెండున్నర ఎకరాల సాగుకు సరిపోతాయని వివరించారు. రైతులు భూమి పాస్‌బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులతో వ్యవసాయ అధికారుల అనుమతి తీసుకుని గుమ్మడిదల ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ద్వారా విత్తనాలు పొందవచ్చని తెలిపారు. ప్రస్తుతం రైతుల అవసరాల కోసం 500 జీలుగా బస్తాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు ఆత్మ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, తహసీల్దార్ పరమేశం, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య, వ్యవసాయ అధికారి డి. శ్రీనివాసరావు, కౌన్సిలర్ ఆకుల మాధవి, అనంతారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం కార్యదర్శి జె. లక్ష్మణ్, నాయకులు యాదిరెడ్డి, వెంకట్రాంరెడ్డి, ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

- **రైతుల వినతి**
- **వడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఎమ్మార్వోకు రైతుల విజ్ఞప్తి**
- **నల్లవల్లి రైతుల సమస్యలపై అధికారులను ఆశ్రయించిన ప్రజాప్రతినిధులు**

**గుమ్మడిదల, మే 29 (సిరి న్యూస్ ):**



నల్లవల్లి గ్రామంలో వడ్ల కొనుగోళ్లు సజావుగా సాగడం లేదని, సమయానికి లారీలు అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ రైతులు ఎమ్మార్వోను కలిసి వినతిపత్రం సమర్పించారు. నల్లవల్లి గ్రామ ఉపసర్పంచ్ ఎర్రోళ్ల పోచయ్య, వార్డు సభ్యుడు కుమ్మరి ఆంజనేయులు ఆధ్వర్యంలో రైతులు అధికారులను ఆశ్రయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపోతున్నాయని తెలిపారు. లారీలు సమయానికి రాకపోవడంతో వడ్లు తరలింపులో తీవ్ర జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోతోందని, దీంతో నాణ్యత తగ్గి ఆర్థిక నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. తక్షణమే అదనపు లారీలను ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని వేగంగా తరలించే చర్యలు తీసుకోవాలని రైతులు ఎమ్మార్వోను కోరారు. రైతుల సమస్యలను పరిష్కరించి వడ్ల కొనుగోళ్లు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి.





- **అన్ని శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి.**
- **ప్రముఖులు,మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను ఏర్పాటు చేయాలి.**
- **జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.**


**మెదక్ మే,29(సిరిన్యూస్)**

తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జూన్ 2న నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్లను జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు సంయుక్తంగా పనిచేయాల్సిందిగా సూచించారు.తెలంగాణ అవతరణ దినోత్సవం రోజున ఉదయం కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణలో భాగంగా.. కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, ప్రముఖులకు, పుర ప్రముఖులకు, అతిథులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని, ప్రోటోకాల్ (నిర్వహణ నియమాలు)ను అనుసరిస్తూ ప్రముఖులు, మీడియా, తదితర సీటింగ్ గ్యాలరీలను జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయ ఏ ఓ యూనస్, డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

# వారణాసి రెస్టారెంట్ ప్రారంభించిన 'చింత'

- **యువత స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని పిలుపు**

**సంగారెడ్డి, మే 29, సిరి న్యూస్:**



మల్కాపూర్ గ్రామ శివారులో నూతనంగా, సర్వాంగ సుందరంగా ఏర్పాటు చేసిన వారణాసి హోటల్ అండ్ రెస్టారెంట్‌ను సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. హోటల్ ప్రాంగణానికి చేరుకున్న ప్రజాప్రతినిధులు జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఎంతో ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన వాతావరణంలో కస్టమర్లను ఆకట్టుకునేలా అన్ని వసతులతో ఈ హోటల్‌ను నిర్మించడంపై వారు నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో యువత కేవలం ఉద్యోగాల వైపే చూడకుండా, ఇలాంటి స్వయం ఉపాధి అవకాశాలను, వ్యాపార మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా స్థిరపడాలని సూచించారు. స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా జిల్లాలో ఇలాంటి మరిన్ని వ్యాపార సంస్థలు వెలిసి, మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం హోటల్ నిర్వాహకులు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌ను శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, ప్రముఖ నాయకులు విఠల్, గోవర్ధన్, శ్రీధర్ రెడ్డి, గోవర్ధన్ నాయక్, అంజాద్, దేవేందర్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా కమిషన్ సభ్యురాలికి ఘన సత్కారం..



**రామచంద్రపురం, మే 29, (సిరి న్యూస్):**

తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించిన అమీన్‌పూర్ మాజీ సర్పంచ్ శశికళ యాదవ రెడ్డిని రామచంద్రారెడ్డి నగర్ కాలనీ అధ్యక్షుడు మల్లరెడ్డి, కార్యవర్గ సభ్యులతో కలిసి రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా శశికళ యాదవ రెడ్డికి పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించారు. మహిళల సమస్యల పరిష్కారంలో ఆమె సమర్థవంతంగా పనిచేయాలని, మహిళా సాధికారతకు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.మహిళా కమిషన్ సభ్యురాలిగా ఆమె నియామకం పట్ల స్థానిక నాయకులు, మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సేవలో ఆమె అనుభవం మహిళలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ కార్యవర్గ సభ్యులు, స్థానిక నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొల్చారం మండల విద్యుత్ అధికారి మహమూద్

**కొల్చారం, మే 29,(సిరి న్యూస్)**




నేడు ఉదయం 8:00 గంటల నుండి ఉదయం 10:00 గంటల వరకు 33/11 కె.వి సబ్ స్టేషన్స్ వాటి పరిధిలో గల చిన్నగనాపూర్ రంగంపేట పైతర అంసాన్పల్లి ఎనీగండ్ల కోనాపూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఏఈ మహమూద్ అలీ తెలిపారు.132/33 కె.వి కౌడిపల్లి యందు మెయింటనెన్స్ పనులు ఉన్నందున వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ మహమూద్ అలీ తెలిపారు.

# మహిళ అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

**ఐకెపి ఎపిఎం సుభాష్ గౌడ్**




**వెల్దుర్తి, మే 29, (సిరి న్యూస్ )**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక లో బాగంగా వెల్దుర్తి మండల మహిళా సమైక్య ఋణ మేళా సమావేశం ఏపీఎం సుభాష్ ఆధ్వర్యంలో నిర్వహించిడం జరిగింది. ఇట్టి సమావేశంలో వెల్దుర్తి మండలంలో 6 బ్యాంకు లో 31 సంఘాలకు 3 కోట్ల 92 లక్షలు లోన్లు మంజూరు చెయ్యడానికి మంజూరు పత్రాన్ని తీసుకోవడం జరిగింది. అని ఏపీఎం సుభాష్ తెలిపారు. అలాగే మహిళా శక్తి లో బాగంగా మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక అభివృద్ధి కొరకు పెరటి కోళ్లు పంపిణీ చెయ్యడం కూడా జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో APM సుభాష్ గౌడ్, DCCB బ్యాంక్ మేనేజర్ హరికిషన్ TGB బ్యాంక్ మేనేజర్ మధు CC లు సుల్తానా, విజయలక్ష్మి , లక్ష్మణ్, స్వప్న, MS అధ్యక్షులు రూప, కార్యదర్శి భాగ్యారాణి, MSA గీత MCO గంగాధర్ గ్రామ సంఘాల అధ్యక్షురాలు పాల్గొనడం జరిగింది.

# సారు ఆదుకోండి అంటున్నా రైతు గూడ రవీందర్




OFFICE OF THE GRAMPANCHAYATH- KUKNOOR

**వెల్దుర్తి,మే 29, (సిరి న్యూస్ ):**

వెల్దుర్తి మండలం కుకునూర్ గ్రామానికి చెందిన రైతు గూడ రవీందర్ వృత్తి రీత్యా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాను. ఈమధ్య అనగా 15 –5 –2026 నాడు ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో నా పాడి బర్రె మేత మేస్తూ గ్రామానికి చెందిన సంద్రు హనుమంత్ రెడ్డి పొలం వద్ద ఉన్న 25 కే.వి ట్రాన్స్ఫారం వద్ద విద్యుత్ షాక్ తో మృతి చెందినది . ఈ విషయం గ్రామస్తులతో తెలుసుకున్న నేను అక్కడికి వెళ్లేసరికి నా పాడి బర్రె మృతి చెందింది. రోజు వాటి పాలతో గ్రామంలో జీవనం సాగిస్తున్న నాకు ఆ పాడి బర్రె చనిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నాను. ఎటు తోచని స్థితిలో నేను ఏం చేయాలో అర్థం కాక ఇన్ని రోజులు కాలయాపన అయినందుకు నాకు విద్యుత్ శాఖ అధికారుల నుండి ఆదుకొని నష్టపరిహారం ఇప్పించి మరల తిరిగి ఒక పాడి బర్రె వచ్చే విధంగా ఆదుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నాను. అని మొరపెట్టుకుంటున్న రైతు గూడ రవీందర్.

## సంపాదకీయం



# విగ్రహ రాజకీయం..
# వ్యూహాత్మక సమీకరణం !

రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనేది పాత సామెత. కానీ సిద్ధాంతపరమైన బద్ధశత్రువుల వారసత్వాన్ని సైతం తమకు అనుకూలంగా మార్చుకోవడమే అధునాతన రాజకీయం. హైదరాబాద్ నడిబొడ్డున ఎన్టీఆర్ విగ్రహాన్ని కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం కేవలం ఒక స్మారక కార్యక్రమం కాదు. ఇది రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికలు, భవిష్యత్తు రాజకీయ లబ్ధిని దృష్టిలో ఉంచుకుని వేసిన ఒక పక్కా వ్యూహాత్మక అడుగు. నలభై ఏళ్ల క్రితం 'కాంగ్రెస్ హఠావో–తెలుగు ఆత్మగౌరవాన్ని కాపాడు' అనే ఏకైక నినాదంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు. అటువంటి కాంగ్రెస్ వ్యతిరేక ఐకాన్‌ను నేడు కాంగ్రెస్ పార్టీ తన ఓన్ చేసుకోవడానికి ప్రయత్నించడం రాజకీయ విచిత్రం. సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో ఎన్టీఆర్‌ను దేశాన్ని మార్చిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, ఇందిరా గాంధీ వంటి మహోన్నత నేతలతో పోల్చడం ద్వారా... ఆయనను ఒక పార్టీకి పరిమితం కాకుండా "తెలుగుజాతి సంపద"గా చిత్రించే ప్రయత్నం చేశారు.

### 'సెటిలర్స్' ఓట్ బ్యాంక్‌పై గురి...

హైదరాబాద్ నగరం, పరిసర జిల్లాల్లో (రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి) ఆంధ్రప్రదేశ్ మూలాలున్న ఓటర్లు (సెటిలర్స్), అలాగే ఎన్టీఆర్ సామాజిక వర్గం, అభిమానుల సంఖ్య చాలా ఎక్కువ. గత పదేళ్లుగా ఈ ఓట్ బ్యాంక్ బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతూ వచ్చింది. ఇప్పుడు ఆ స్థానాన్ని కాంగ్రెస్ వైపు తిప్పుకోవడానికి ఎన్టీఆర్ సెంటిమెంట్‌ను రేవంత్ రెడ్డి ఆయుధంగా మార్చుకున్నారు. తెలంగాణలో టీడీపీ క్షేత్రస్థాయిలో బలహీనపడినప్పటికీ, దాని సాంప్రదాయ ఓటర్లు ఇంకా ఉన్నారు. వారిని తమ వైపు తిప్పుకోవడం ద్వారా బీజేపీ ఇక్కడ బలపడకుండా నిరోధించవచ్చనేది కాంగ్రెస్ అంతర్గత వ్యూహం. ఈ విగ్రహావిష్కరణ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ సీఎం కేసీఆర్ రాజకీయ మూలాలపై నేరుగా దాడి చేశారు. "ఎన్టీఆర్ భిక్ష వల్లే కేసీఆర్ వంటి వారు రాజకీయాల్లోకి వచ్చారు" అని గుర్తు చేయడం ద్వారా, బీఆర్ఎస్ నైతికతను దెబ్బతీయడానికి ప్రయత్నించారు. బీఆర్ఎస్ దీనిని "ఆంధ్ర సెంటిమెంట్‌ను మళ్లీ తెలంగాణపై రుద్దడం" అని విమర్శిస్తున్నప్పటికీ... రేవంత్ రెడ్డి మాత్రం దీనిని ఒక తెలంగాణ ప్రాంతీయ కోణం నుంచి కాకుండా, హైదరాబాద్ ప్రగతికి పునాది వేసిన నేతకు ఇచ్చే గౌరవంగా సమర్థించుకున్నారు.

### రేవంత్ రెడ్డి వ్యక్తిగత ముద్ర..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం పనిచేసిన నేపథ్యం ఉంది. ఆయనకు ఎన్టీఆర్ సిద్ధాంతాలు, ఆ పార్టీ కేడర్ పట్ల అవగాహన ఎక్కువ. ఈ విగ్రహావిష్కరణ ద్వారా ఆయన కాంగ్రెస్ హైకమాండ్‌కు ఒక స్పష్టమైన సంకేతాన్ని పంపారు. తెలంగాణలో గెలవడానికి సంప్రదాయ కాంగ్రెస్ పంథా మాత్రమే సరిపోదు, ఇక్కడి స్థానిక ప్రాంతీయ, సామాజిక సమీకరణాలను కూడా తమకు అనుకూలంగా వాడుకోవాలనేది ఆయన వ్యూహం. విగ్రహాలు కేవలం గతాన్ని స్మరించుకోవడానికే కాదు, భవిష్యత్తు వర్తమాన రాజకీయాలను శాసించడానికి కూడా ఉపయోగపడతాయని ఈ పరిణామం నిరూపించింది. కాంగ్రెస్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కృతం కావడం... తెలంగాణ రాజకీయాల్లో సిద్ధాంతాల కంటే "అవకాశవాదం – ఓట్ల సమీకరణాలే" పరమావధి అనే చేదు నిజాన్ని మరోసారి స్పష్టం చేస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఈ 'ఎన్టీఆర్ సెంటిమెంట్ కార్డు' కాంగ్రెస్‌కు ఎంతవరకు ఓట్లు రాల్చుతుందో వేచి చూడాలి.!

# దాడి చేసిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు



**సంగారెడ్డి, మే 29 (సిరి న్యూస్) :**

మనూర్ మండల పరిధిలోని అతిమ్యాల్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మహేశ్ కుమార్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత జర్నలిస్టు ఫోరం (డీజేఎఫ్) నాయకులు సంగారెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. మార్చి 17న వార్త సేకరణకు వెళ్లిన రిపోర్టర్ రాములుపై సదరు ఉపాధ్యాయుడు దాడి చేశారని ఆరోపించారు. ఈ ఘటనలో ఉపాధ్యాయుడికి సహకరించిన కొందరు గ్రామస్థులపైనా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ పరితోష్ పంకజ్‌కు ఉమ్మడి మెదక్ జిల్లా దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు రాపాక విజయరాజు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "సమాజంలో నిజాలను నిర్భయంగా వ్రాసే జర్నలిస్టులపై దాడులు చేయడంపై తీవ్రంగా ఖండిస్తున్నాము" అని అన్నారు. జర్నలిస్టులపై వరుస దాడులు జరగడం ఆందోళన కలిగిస్తోందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దత్తు రెడ్డి, జర్నలిస్టు సాయిలు, దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు తలారి యాదగిరి, పరంజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలి

- ఇంటింటి పరిశీలన చేసి డిక్లరేషన్లు స్వీకరించాలి
- సవరణ ప్రక్రియ పూర్తి చేయాలి
- జిల్లాల కలెక్టర్లు, ఈఆర్వోలతో ఎన్నికల అధికారి వీసీ
- పాల్గొన్న కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు, సబ్ కలెక్టర్

**సంగారెడ్డి, సిరి న్యూస్:**



ఓటరు జాబితాను ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాల ప్రకారం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, అదనపు ప్రధాన ఎన్నికల అధికారి వాసం వెంకటేశ్వర్ రెడ్డి మరియు ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణ, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఓటర్ల ధృవీకరణ, ఇంటింటి పరిశీలన తదితర కీలక అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు సమగ్ర శిక్షణ, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఈఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఎస్ఐఆర్ ప్రక్రియను ఎక్కడా అలసత్వానికి తావులేకుండా సమయపాలనతో పూర్తి చేయాలన్నారు. ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లకు అందజేసిన అనంతరం, సంబంధిత బీఎల్ఓలు ప్రతి ఇంటిని కనీసం మూడుసార్లు సందర్శించి, ఓటర్ల నుంచి సరైన డిక్లరేషన్లను స్వీకరించాలని స్పష్టం చేశారు. ఫారాలు నింపడం, ఓటర్ల వివరాల క్షేత్రస్థాయి పరిశీలన, అవసరమైన పత్రాల ధృవీకరణ వంటి అంశాలపై బీఎల్ఓలకు ఈఆర్వోలు తగిన శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

# పోలీస్ పిల్లల విద్యా ప్రగతే 'స్పార్క్' ధ్యేయం

- చదువుకునేందుకు వీలుగా పోలీస్ కార్యాలయంలో లైబ్రరీ
- చిన్నప్పటి నుంచే స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలి
- ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి, సిరి న్యూస్:**




రక్షణ విధుల్లో నిమగ్నమయ్యే పోలీస్ సిబ్బంది, వారి పిల్లల భవిష్యత్తుకు సరైన మార్గదర్శనం చేయాలనే సంకల్పంతో సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'స్పార్క్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డిలు హాజరై పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న ఖాకీ కిడ్స్, పోలీస్ సిబ్బందికి భవిష్యత్తు అవకాశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ కుటుంబాలకు చెందిన పిల్లల ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారి ఉన్నత విద్యా ప్రగతికి తోడ్పడాలనే ఉద్దేశ్యంతోనే ఈ 'స్పార్క్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దీనికి అదనంగా, విధుల విరామ సమయంలో పోలీస్ సిబ్బంది చదువుకునేందుకు వీలుగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఒక లైబ్రరీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని, ప్రతిరోజూ క్రమం తప్పకుండా న్యూస్ పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని ఖాకీ కిడ్స్‌కు సూచించారు.

# ఫర్టిలైజర్ షాప్ ల ఆకస్మిక తనిఖీలు

**తూప్రాన్ మే 29 సిరి న్యూస్**



తూప్రాన్ మున్సిపల్ మండలంలోని ఫర్టిలైజర్ షాపులను శుక్రవారం డివిజన్ టాస్క్ ఫోర్స్ కమిటీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ డివిజన్ టాస్క్ ఫోర్స్ కమిటీలో తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్ర రెడ్డి తూప్రాన్ సర్కిల్ సిఐ వెంకట్ రాజా గౌడ్ ఏడిఏ సభ్యులుగా ఉన్నారు. ఆగ్రోస్ ఫర్టిలైజర్స్ షాపులలో విత్తనాలు ,ఎరువులు, పురుగుమందుల రిజిస్టర్స్ డివిజన్ కమిటీ సభ్యులు తనిఖీ నిర్వహించి . ఈ సందర్భంలో ఆర్ డి ఓ మాట్లాడుతూ రైతులకు మంచి నాణ్యమైన విత్తనాలను, పురుగుమందులను సకాలంలో అందించవలసిందిగా డీలర్స్ కు సూచనలు ఇచ్చారు తూప్రాన్ సర్కిల్ సిఐ వెంకటరాజా గౌడ్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలను కాలం చెల్లిన మందులను అమ్మిన దుకాణంలో నిల్వ ఉంచిన చట్టపరమైన కఠిన చర్యలు కేసులు నమోదు చేపట్టడం జరుగుతుందని తెలిపారు ఏ డి ఏ మాట్లాడుతూ ప్రతి డీలరు రోజువారి క్రయవిక్రయాలను రిజిస్టర్లో పొందుపరచాలి .అదేవిధంగా స్టాక్ బోర్డును కనిపించే విధంగా ప్రదర్శించాలి, అధిక ధరలకు అమ్మిన యెడల దుకాణ యజమానిపైన చట్టపరమైన కఠిన చర్యలు దుకాణ లైసెన్సులు రద్దు చేయబడుతాయని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఏఈఓ లు సంతోష్ , సింధు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో మంగళవారం 'సమాచార హక్కు చట్టంపై' అవగాహన సదస్సు

**సంగారెడ్డి మే 29 : (సిరి న్యూస్)**



సమాచార హక్కు చట్టం–2005 ను మరింత బలోపేతం చేయడానికి, ప్రజల్లో ఈ చట్టం యొక్క గొప్పతనాన్ని, ప్రాధాన్యతను చాటిచెప్పడానికి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం అవగాహన సదస్సును నిర్వహించనున్నారు. అనుక్షణం ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టంపై కనీస అవగాహన కలిగి ఉన్నప్పుడే అవినీతి రహిత సమాజాన్ని నిర్మించగలమని, అందుకోసమే ఈ సదస్సును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నట్లు స్వతంత్ర సమాచార హక్కు చట్టం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంజా గౌడ్, ఉపాధ్యక్షులు గంగారాం తెలిపారు.ఈ సదస్సు వేదికగా సంగారెడ్డి జిల్లా నూతన కమిటీని కూడా అధికారికంగా ప్రకటించనున్నారు. సంగారెడ్డి జిల్లా సమాచార హక్కు చట్టం అధ్యక్షుడిగా రాపాక విజయరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. విజయరాజు నాయకత్వంలో జిల్లా వ్యాప్తంగా చట్టం మరింత బలోపేతం అవుతుందని, సామాన్య ప్రజలకు చట్టం పట్ల నమ్మకం, ధీమా.పెరుగుతాయని సాటి సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- రైతులకు ఇబ్బందులు కలిగితే వెంటనే స్పందించాలి
- వడ్ల కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలి
- రైస్ మిల్లులను పరిశీలించిన అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

**నర్సాపూర్ మే 29 (సిరి న్యూస్)**





రైతుల నుంచి వడ్లు కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ సూచించారు. శుక్రవారం నర్సాపూర్ ప్రాంతంలోని పలు రైస్ మిల్లులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లులలో ధాన్యం నిల్వలు ప్రాసెసింగ్ విధానం, రోజువారీ వడ్ల స్వీకరణ, లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి సాధ్యమైనంత ఎక్కువ వడ్లను ఆలస్యం లేకుండా కొనుగోలు చేయాలని మిల్ యాజమాన్యాలకు సూచించారు. కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు రానున్న రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వడ్ల నిల్వ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తడిసిన ధాన్యం వల్ల రైతులు నష్టపోకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, లోడింగ్, అన్‌లోడింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్ల కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల పరిస్థితులను స్థానిక పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు వడ్ల కొనుగోలు, రవాణా వివరాలను నమోదు చేసి ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాలని రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని అదనపు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డియస్పి నరేందర్ గౌడ్, నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, ఎస్సై రంజిత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె, క్రేజీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కింగ్' సినిమాతో ప్రేక్షకుల మందుకు రాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, దీపికా పదుకొణెకు సంబంధించిన ఓ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఆమె ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమాకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రముఖ దర్శకురాలు జోయా అఖ్తర్ కాంబినేషన్‌లో ఒక బలమైన సామాజిక కథాంశంతో రాబోతున్న సినిమాలో దీపికా లీడ్ రోల్‌లో నటించనున్నట్లు సమాచారం. ఈ సినిమా కథ విషయానికొస్తే.. పురుషాధిక్యత, పాత ఆలోచనలు ఉన్న ఒక సమాజంలో పుట్టిన ఒక మహిళ.. తనపై ఉన్న ఆంక్షలను, అణచివేతను ఎదిరించి ఎలా ఒక పెద్ద బిజినెస్ సామ్రాజ్యాన్ని నిర్మించింది అనేదే ఈ మూవీ మెయిన్ పాయింట్ అని టాక్. ఆడవాళ్ల ఆశలను అణచివేసే సమాజంలో, ఎంతో ధైర్యంతో ఆమె సాధించిన విజయం, ఆ తర్వాత ఎంతోమంది మహిళలకు ఆమె ఎలా ఆదర్శంగా నిలిచింది అనే విషయాలను ఈ సినిమాలో ఎంతో స్ఫూర్తిదాయకంగా చూపించబోతున్నారట.

జోయా అఖ్తర్ చెప్పిన ఈ కథ దీపికా మనస్సుకు బాగా నచ్చిందని, అందులోని ఎమోషన్స్‌కు ఆమె వెంటనే కనెక్ట్ అయిపోయిందని నటించేందుకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఇక ఇందులో భారతీయ సినీ దిగ్గజం, సీనియర్ నటి రేఖ కూడా ఓ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు టాక్. ఈ పాత్ర కథానాయిక ప్రయాణంలో చాలా ముఖ్యమైనదిగా ఉంటుందని సమాచారం. దీపికా పదుకొణె, రేఖ అద్భుతమైన స్క్రీన్ ప్రెజెన్స్ కలిసి వెండితెరపై ఒక మ్యాజిక్ క్రియేట్ చేయబోతున్నాయని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం ఈ చిత్రం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయట. ఇది కేవలం గ్లామర్ కోసమో లేదా కమర్షియల్ హంగుల కోసమో తీసే ప్రాజెక్ట్ కాదని, సమాజంలో మహిళలు ఎదుర్కొనే లింగ వివక్ష, కుటుంబాల నుండి వచ్చే ఒత్తిడి వంటి వాస్తవ పరిస్థితులను ఎంతో సహజంగా చూపించే సినిమాగా రాబోతుందని తెలుస్తోంది.

# మహిళల పవర్‌ను చూపించబోతున్న దీపికా పదుకొణె..

# నేను కూడా మనిషినే దయచేసి నన్ను బూతులు తిట్టకండి.



సోషల్ మీడియా సెన్సేషన్ పూనమ్ పాండే ఎన్నో చిత్రాల్లో నటించి విపరీతమైన క్రేజ్ రాబట్టుకుంది. మరీ ముఖ్యంగా సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులు పెడుతూ నిత్యం వార్తల్లో నిలుస్తుంటుంది. తాజాగా, పూనమ్ పాండే పెట్టిన ఓ పోస్ట్ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. నిత్యం సంచలన పోస్టులతో విమర్శలు పాలవుతున్నప్పటికీ తన తీరు మార్చుకోని పూనమ్.. గత కొద్ది కాలంగా తనపై వస్తున్న ట్రోలింగ్‌ను తట్టుకోలేకపోతున్నానని లైవ్ వీడియోలో కన్నీరు పెట్టుకుంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వీడియోను షేర్ చేస్తూ.. ఇండస్ట్రీకి వచ్చి 14 ఏళ్లు దాటినా తగిన గుర్తింపు కోసం.. సినిమా అవకాశాల కోసం తాను ఎంతో కష్టపడుతున్నానని ఆవేదన వ్యక్తం చేసింది. తన వెనుక ఉన్న కథ ఏంటో తెలియకుండానే ట్రోలింగ్ చేస్తున్నారని ఆ మాటలను తాను తట్టుకోలేకపోతున్నానని ఎమోషనల్ అయింది. "నేను మానసికంగా కాస్త బాధలో ఉన్నాను. అందుకే అందరికీ ఒక చిన్న రిక్వెస్ట్ చేద్దామని లైవ్‌లోకి వచ్చాను.

నేను ఇంతకంటే ఎక్కువ మాటలను భరించలేకపోతున్నాను. నేను కూడా ఒక మనిషినే. 14 ఏళ్ల క్రితమే ఇండస్ట్రీకి పని వెతుక్కుంటూ వచ్చాను. ఈ రోజుకి కూడా పని కోసమే చూస్తున్నాను. నన్ను జనాలు గుర్తించడం కోసం థియేటర్ ఆర్ట్స్ కూడా చేస్తున్నాను" అని ఎమోషనల్ అయింది. అంతేకాకుండా తనను తాను నిరూపించుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. తన గతాన్ని పూర్తిగా తెలుసుకోకుండా.. తనను జడ్జ్ చేయొద్దని కోరింది. కనీసం బూతులు తిట్టడం అయినా ఆపాలని కన్నీరు పెట్టుకుంది. తాను ఎప్పుడూ ఎవరినీ తిట్టలేదని.. కాబట్టి తనను కూడా అలా అనొద్దని రిక్వెస్ట్ చేసింది. దయచేసి నన్ను అర్థం చేసుకోవాలంటూ వీడియోను ముగించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా..ఈ విషయం నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు సపోర్ట్‌గా నిలుస్తుంటే.. మరికొందరు మాత్రం చచ్చిపోతున్నట్లు ఫ్రాంక్ చేసావ్ ఇప్పుడు.. ఏం నాటకాలు ఆడుతున్నావంటూ

# 'పెద్ది' ప్రీ రిలీజ్ ఈవెంట్ డేట్ ఫిక్స్.. వేడుక ఎక్కడంటే?

రామ్‌చరణ్ (Ram Charan) అభిమానులకు 'పెద్ది' టీమ్ గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రీ రిలీజ్ ఈవెంట్ వివరాలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. జూన్ 1న సాయంత్రం (Peddi Pre Release Event Date) ముందస్తు విడుదల వేడుక నిర్వహించనున్నట్టు తెలిపింది. విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియం ఈ ఈవెంట్‌కు వేదిక కానుంది.

'పెద్ది'కి సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో ఇదే తొలి, భారీ ఈవెంట్. జూన్ 4న సినిమా రిలీజ్ కానుంది. జూన్ 3న ప్రీమియర్స్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చింది. తెలంగాణలోనూ స్పెషల్ షోలు ప్రదర్శించే అవకాశాలున్నాయి. ఇక, మిగిలింది జూన్ 2 మాత్రమే. తెలంగాణలో ఆ తేదీన.. ఈవెంట్‌కు బదులు ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసే ఆలోచనలో చిత్ర బృందం ఉన్నట్టు సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో విడుదల కాబట్టి.. టీమ్ ఇప్పటికే భోపాల్, బెంగళూరు, ఢిల్లీలో ప్రమోషన్స్ చేసిన సంగతి తెలిసిందే.








# డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మనసు దోచిన లవ్ స్టోరీ..


ఇండస్ట్రీకి అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్, యానిమల్ వంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్స్ ఇచ్చిన యంగ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా. భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ పై సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన ప్రతి చిత్రాన్ని ఆయన సోదరుడు, ప్యాషనేట్ ప్రొడ్యూసర్ ప్రణయ్ రెడ్డి వంగా. అయితే ఫస్ట్ టైం ఈ సెన్సేషనల్ బ్రదర్స్ ఒక యంగ్ టీమ్‌తో కొత్త సినిమా ప్రొడ్యూస్ చేస్తుండటం ఇప్పుడు ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షిస్తుంది. సందీప్ లాంటి డైరెక్టర్ సమర్పిస్తున్న చిత్రం కావడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు పెరుగుతున్నాయి. ఇంతకీ ఆ సినిమా పేరు ఏంటో తెలుసా "రోమాంచకం". ఈ చిత్రంలో సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తుండగా, సందీప్ రెడ్డి వంగా ఈ మూవీని సమర్పిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు.

ఈ రోజు "రోమాంచకం" సినిమా టైటిల్ పోస్టర్ రిలీజ్‌ను సందీప్ రెడ్డి వంగా సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన తన పోస్ట్‌లో ఈ సినిమా గురించి పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. 'ఈ సినిమా కథ వింటున్నంత సేపూ నేను హాయిగా నవ్వుకుంటూనే ఉన్నాను. ఫస్ట్ టైం నేను ఒక సినిమాను సమర్పిస్తున్నాను. భద్రకాళి పిక్చర్స్ బ్యానర్ నుంచి ఒక వినూత్నమైన మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని ప్రకటిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ ఎంటర్‌టైన్‌మెంట్ వెనుక ఒక బలమైన ఎమోషనల్ టచ్ కూడా ఉంది. ఎంతోమంది యంగ్ టాలెంటెడ్ టెక్నీషియన్స్ వర్క్ చేస్తున్న "రోమాంచకం" సినిమా ఒక ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా రూపొందుతోంది. ఈ సరికొత్త కథకు సుమంత్ ప్రభాస్, అనంతిక జంట మరింత ఫ్రెష్‌నెస్ తీసుకొస్తున్నారు'' అని ఆయన తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. త్వరలో ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్డేట్స్ మేకర్స్ వెల్లడించనున్నారు.



రాకింగ్ స్టార్ యష్ హీరోగా వస్తున్న 'టాక్సిక్' పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాకు గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తుండగా..హీరోయిన్‌గా నటిస్తున్న కియారా అద్వానీ నటిస్తోంది. పీరియడ్ గ్యాంగ్‌స్టర్ చిత్రంగా తెరకెక్కగా.. ఇందులో vనయనతార, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రాన్ని వెంకట్ కె. నారాయణ, యష్ సంయుక్తంగా వరుసగా కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై నిర్మించారు. షూటింగ్ పూర్తి చేసుకుని జూన్ 4న థియేటర్స్‌లోకి రాబోతుంది. దీంతో ప్రమోషన్స్ జోరు పెంచిన మూవీ టీమ్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ పలు విశేషాలు పంచుకుంటున్నారు. తాజాగా, ఓ చానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా కియారా షూటింగ్ సమయంలో పడ్డ కష్టాల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు చెప్పారు. ఈ సినిమాను మొదట ఇంగ్లీష్, కన్నడ భాషల్లో నేరుగా షూట్ చేశారని ఆ తర్వాత మిగిలిన భాషల్లోకి డబ్ చేసి పాన్‌ఇండియా లెవెల్లో రిలీజ్ చేస్తున్నారని తెలిపారు. అయితే, తనకు కన్నడ భాష అస్సలు రాకపోవడం వల్ల షూటింగ్ చేయడం చాలా కష్టంగా మారిందని కియారా అన్నారు. ప్రతి సీన్ షూటింగ్‌కు ముందు డైలాగులను బట్టీ పడుతూ, వాటిని సరిగ్గా పలకడం కోసం రాత్రింబగళ్లు ప్రాక్టీస్ చేయాల్సి వచ్చేదని అయినప్పటికీ తాను కష్టంగా కాకుండా ఎంతో ఇష్టంగా షూట్ పూర్తి చేసినట్లు చెప్పారు. ఈ భాషా సమస్యను తన కెరీర్‌లోనే అతిపెద్ద ఛాలెంజ్‌గా ఆమె భావిస్తున్నట్లు తెలిపారు. భాష రాకపోయినా ఎక్కడా నటనలో తప్పులు లేకుండా, స్క్రీన్ మీద చాలా సహజంగా కనిపించడం కోసం తను ఎంతో కష్టపడినట్లు కియారా వివరించారు. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ గతంలో 'మూతోన్' లాంటి సినిమాల్లో చాలా సీరియస్ పాత్రలను చూపించారు.

# కథ విని నేనే షాక్ అయ్యా..




# ముంబైలో బాలయ్య మాస్ గర్జన!

'వీరసింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో మరో క్రేజీ ప్రాజెక్ట్ పట్టాలెక్కిన సంగతి తెలిసిందే. బాలయ్య కెరీర్‌లో 111వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం ముంబయి నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ యాక్షన్ కథాంశంతో రూపొందుతోంది. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ భారీ కమర్షియల్ చిత్రాన్ని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తున్నారు. కాగా చిత్ర యూనిట్ త్వరలోనే ముంబైలో ఒక లాంగ్ షెడ్యూల్‌ను ప్లాన్ చేసింది. దీనికోసం ఈ వారంలోనే బాలకృష్ణ ముంబయిలో అడుగు పెట్టనున్నారు. ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంపై కొన్ని కీలకమైన టాకీ సీన్లతో పాటు, హైవోల్టేజ్ పోరాట యాక్షన్ సీక్వెన్స్ కూడా తెరకెక్కించనున్నారు. ఇక ఈ సినిమాలో బాలయ్య పవర్‌ఫుల్ రోల్ కనిపించబోతున్నట్టుగా తెలుస్తోంది. ఆయన పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్‌గా నటిస్తున్నట్టుగా సమాచారం. ఈ సినిమాలో మంచు మనోజ్ బాలకృష్ణను ఢీకొట్టే పవర్‌ఫుల్ విలన్‌గా నటిస్తున్నాడు. వీరిద్దరి మధ్య వచ్చే యాక్షన్ సీన్స్ సినిమాకే హైలైట్‌గా నిలవనున్నాయి. దీనికి తోడు మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్. థమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, గోపీచంద్ మలినేని ఎలివేషన్స్ తోడైతే ఫ్యాన్స్‌కు ఫుల్ మీల్స్ పక్కా అని చెప్పొచ్చు. మరోవైపు.. ఈ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌తో పాటు.. బాలయ్య తన తదుపరి చిత్రాన్ని స్టార్ డైరెక్టర్ కొరటాల శివతో లైన్‌లో పెట్టారు. వచ్చే నెలలో ఈ సినిమా గ్రాండ్‌గా లాంచ్ కానుంది. అన్నట్టు జూన్ 10న బాలయ్య బర్త్ డే గిఫ్ట్‌గా ఎన్బీకె111 టీజర్ వచ్చే ఛాన్స్ ఉంది.

# బాక్సాఫీస్ వద్ద హీట్ పెరగనుందా.. 'విశ్వనాథ్ అండ్ సన్స్'కి గట్టి పోటీ

సూర్య ప్రస్తుతం 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రంలో నటిస్తున్నారు. మమతా బైజు ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించనుండగా, వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్నారు. సూర్యదేవర నాగ వంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాను ఆగస్టు 14న విడుదల చేయనున్నట్లు మూవీ టీమ్ ఇటీవల అధికారికంగా ప్రకటించింది. అయితే విడుదల తేదీ ప్రకటించినప్పటి నుంచి ఈ సినిమా బాక్సాఫీస్ ప్రయాణంపై ఇండస్ట్రీలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కారణం ఏమిటంటే.. ఈ సినిమా విడుదలయ్యే వారంలో పెద్ద క్రేజ్ ఉన్న సినిమాలు లేకపోయినా ఆ తర్వాతి వారంలో మాత్రం భారీ చిత్రాలు థియేటర్లలోకి రానున్నాయి.

దీంతో 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రానికి బ్లాక్‌బస్టర్ టాక్ వస్తే తప్ప రెండో వారంలో థియేటర్లు నిలబెట్టుకోవడం కష్టమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. సాధారణ టాక్ వచ్చినా రెండో వారానికి థియేటర్ల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశముందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణంగా దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న 'ఐ యామ్ గేమ్', అలాగే పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'ఖలీఫా' చిత్రాలు ఆగస్టు 20న విడుదలకి రెడీ అయ్యాయి.

ఇక టాలీవుడ్‌లో భారీ అంచనాలు ఉన్న 'ది ప్యారడైజ్' సినిమాను ఆగస్టు 21న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.



Published by Badhe Jayasree on behalf of Siri Media. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : 9697889922. E-Mail : siridailynews@gmail.com.

www.siridaily.com
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice వార్తపత్రిక
శనివారం
30-05-2026
సంపుటి (Volume) : 2
సంచిక (Issue) 147
MEDAK, SANGAREDDY, SIDDIPET
పేజీలు : 5

## వయస్సు కాదు.. సంకల్పమే
# విజయానికి అసలు బలం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్
- శ్రీలంకలో పతకాల పంట..
- మాస్టర్స్ అథ్లెటిక్స్ విజేతలకు ఎమ్మెల్యే ఘన సత్కారం




2




# రికార్డు చెరిపి హద్దును పెంచి!

## పాటి "విల్లా" ప్రాజెక్ట్ హద్దులు దాటిందా?






- విల్లా ప్రాజెక్ట్ చుట్టూ కొత్త వివాదం
- పాటి విల్లాల పరిదెక్కడా.. ?
- పెరిగిన భూమి ఎక్కడిది ..?
- రికార్డులో ఎకరం 17 గుంటలైతే నిర్మాణాలు రెండెకరాలపైనే...
- కొను "గోలు" దారుల్లో కొత్త సందేహం
- అధికారిక సర్వే రిపోర్ట్ విడుదల చేయాలంటూ డిమాండ్

రామచంద్రపురం(పటాన్‌చెరు), మే 29 (సిరి న్యూస్): పటాన్‌చెరు మండలం పాటి గ్రామ పరిధిలో కొనసాగుతున్న ఓ విల్లా ప్రాజెక్ట్‌పై కొత్త వివాదం చర్చనీయాంశంగా మారింది. అధికారిక పత్రాల్లో నమోదైన భూమి విస్తీర్ణం, ప్రస్తుతం ప్రాజెక్ట్ పేరుతో ప్రచారం చేస్తున్న విస్తీర్ణం, గ్రౌండ్‌లో కొనసాగుతున్న నిర్మాణాల పరిమాణం మధ్య భారీ వ్యత్యాసం ఉందంటూ స్థానికులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా చర్చ జరుగుతున్న వివరాల ప్రకారం.. డెవలపర్స్ యాజమాన్యంలో ఉన్న భూమి మొత్తం 6,897 చదరపు గజాలు మాత్రమేనని చెబుతున్నారు. సుమారు 1.17 ఎకరాలకు సమానమవుతుందని పేర్కొంటున్నారు. అయితే ప్రాజెక్ట్ ప్రకటనలు, ప్రచార సామగ్రిలో మాత్రం మొత్తం ప్రాజెక్ట్ విస్తీర్ణాన్ని 2.25 ఎకరాలుగా చూపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

4



## మరో సారి అవకాశం ఇవ్వండి

– అసంపూర్తి పనులు పూర్తి చేయడమే నా లక్ష్యం
– బీహెచ్ఈఎల్ కమ్యూనిటీ సభ్యులకు శ్రీకాంత్ భావోద్వేగ విజ్ఞప్తి

2

## అరబిందో ఎపిటోరియా
# అక్రమాలు బట్టబయలు!

### సిరి న్యూస్ కథనాలు అక్షర సత్యాలు

- న్యారేటికుంటలో 38 ఎకరాల భూమి కబ్జా
- కంసానికుంట ఎఫ్టీఎల్ పరిధి పూర్తిగా ఆక్రమణ
- చెరువు గర్భంలోనే యథేచ్ఛగా భారీ కట్టడాలు
- ఆక్రమిత స్థలంలో ప్రమాదకర గ్యాస్ పైప్‌లైన్
- బట్టబయలైన అధికారుల అర్ధరాత్రి సర్వేల డ్రామాలు
- ఎమ్మార్వో కు ఇరిగేషన్ నివేదిక
- ముడుపుల మత్తులో తేలుతున్న అధికారులు
- చర్యలు తీసుకోకుంటే ఊరుకోం అంటున్న బోరపట్ల గ్రామస్తులు
- తమ వెన్నంటి ఉన్న 'సిరి న్యూస్'కు కృతజ్ఞతలు






(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్) : అధికార బలం, నోట్ల కట్టల అండ చూసుకుని బోరపట్ల గ్రామ సహజ వనరులతో ఆడుకుంటున్న 'అరబిందో ఎపిటోరియా' ఫార్మా భూ ఆక్రమణల బాగోతం ఎట్టకేలకు అధికారికంగా బట్టబయలైంది. ఇన్నాళ్లూ స్థానిక అధికారులు ఆడిన సర్వేల డ్రామాలను కట్టిపెడుతూ ఇరిగేషన్ శాఖ సంచలన నివేదికను బయటపెట్టింది. గ్రామస్తుల సుదీర్ఘ పోరాటం ముమ్మాటికీ న్యాయమైనదేనని, బాధితుల పక్షాన నిలిచి 'సిరి న్యూస్' ప్రచురించిన కథనాలు అక్షర సత్యాలని ఈ నివేదికతో నిరూపితమైంది.

3



# వయస్సు కాదు.. సంకల్పమే విజయానికి అసలు బలం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్
- శ్రీలంకలో పతకాల పంట..
- మాస్టర్స్ అథ్లెటిక్స్ విజేతలకు ఎమ్మెల్యే ఘన సత్కారం

**రామచంద్రపురం (పటాన్‌చెరు), మే 29 (సిరి న్యూస్):** "వయస్సును జయించి దేశానికి గుర్తింపు తీసుకురావడం అభినందనీయం.. యువతకు వీరే ఆదర్శం" అని పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శ్రీలంకలో నిర్వహించిన మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించి ప్రతిభ చాటిన సీనియర్ క్రీడాకారులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గోల్డ్ మెడల్స్ సాధించిన మల్లారెడ్డి, గంగాధర్ రెడ్డి, సన్యాసీ రావు, అనుశ్రీ, యోగిత తదితరులను ఎమ్మెల్యే అభినందించి శాలువాలతో సన్మానించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి ప్రాంతానికి గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వయస్సును లెక్కచేయకుండా క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగుతూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సంతోష్ రెడ్డి, క్రీడాభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.



BANK OF CEYLON BOC Bankers to the Nation

MASTERS ATHLETICS SRI LANKA

Affiliated to World Masters Athletics Asian Masters Athletics, Sri Lanka Athletics

12TH ANNUAL CHAMPIONSHIP - 2026

*This is to certify that* Malla Reddy

*of* India

*was placed* First 70+ Men 5000m Race Walk

*Achievement* 47:09.5 Min

held on 23rd & 24th May 2026

# మరో అవకాశం ఇవ్వండి

– అసంపూర్తి పనులు పూర్తి చేయడమే నా లక్ష్యం

– బీహెచ్ఈఎల్ కమ్యూనిటీ సభ్యులకు శ్రీకాంత్ భావోద్వేగ విజ్ఞప్తి

రామచంద్రపురం, మే 29, (సిరి న్యూస్): బీహెచ్ఈఎల్ కమ్యూనిటీ సెంటర్ కుటుంబ సభ్యులకు జనరల్ సెక్రటరీ శ్రీకాంత్ భావోద్వేగ విజ్ఞప్తి చేశారు. మరోసారి అవకాశం కల్పిస్తే ఇప్పటివరకు ప్రారంభించి పూర్తి చేయలేని అభివృద్ధి కార్యక్రమాలను సభ్యుల సహకారంతో పూర్తి చేస్తానని తెలిపారు. 2023 కమ్యూనిటీ సెంటర్ ఎన్నికల్లో సభ్యుల ఆశీర్వాదంతో జనరల్ సెక్రటరీగా గెలుపొందిన తర్వాత, మిగతా బాడీ సభ్యులతో కలిసి పలు సామాజిక, సాంస్కృతిక మరియు అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించామని పేర్కొన్నారు. కమ్యూనిటీ అభివృద్ధి, సభ్యుల ఐక్యత, సౌకర్యాల మెరుగుదల కోసం నిరంతరం కృషి చేశామని తెలిపారు. ఈ సందర్భంగా సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన శ్రీకాంత్.. ఒకే పదవీకాలంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం ఎవరికైనా కొంత కష్టసాధ్యమేనని అన్నారు. అయినప్పటికీ సభ్యుల సూచనలు, అవసరాలను దృష్టిలో పెట్టుకుని అందరి సహకారంతో పనిచేశానని చెప్పారు. తాను ఎప్పుడూ వ్యక్తిగత గుర్తింపు కోసం కాకుండా కమ్యూనిటీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేశానని వివరించారు. "నేను మాత్రమే చేశాను" అనే భావనతో ఎప్పుడూ వ్యవహరించలేదని, తనతో పాటు పనిచేసిన బాడీ సభ్యుల సహకారంతోనే కార్యక్రమాలు విజయవంతమయ్యాయని పేర్కొన్నారు. తెలియక ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే పెద్ద మనసుతో క్షమించాలని కోరిన ఆయన.. ఇటీవల జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సభ్యులు ఇచ్చిన సూచనలు, సలహాలను అమలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తానని తెలిపారు. "మీ అందరి సహకారం, ఆశీర్వాదం మరోసారి లభిస్తే అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసి కమ్యూనిటీ అభివృద్ధికి మరింత కృషి చేస్తాను" అని శ్రీకాంత్ పేర్కొన్నారు. కమ్యూనిటీ సభ్యుల ప్రేమ, ఆదరణ ఎల్లప్పుడూ తనకు ప్రేరణగా నిలుస్తుందన్నారు.






# అరబిందో ఎపిటోరియా అక్రమాలు బట్టబయలు!

## సిరి న్యూస్ కథనాలు అక్షర సత్యాలు

- న్యారేటికుంటలో 38 ఎకరాల భూమి కబ్జా
- కంసానికుంట ఎఫ్టీఎల్ పరిధి పూర్తిగా ఆక్రమణ
- చెరువు గర్భంలోనే యథేచ్ఛగా భారీ కట్టడాలు
- ఆక్రమిత స్థలంలో ప్రమాదకర గ్యాస్ పైప్‌లైన్
- బట్టబయలైన అధికారుల అర్ధరాత్రి సర్వేల డ్రామాలు
- ఎమ్మార్వోకు ఇరిగేషన్ నివేదిక
- ముడుపుల మత్తులో తేలుతున్న అధికారులు
- చర్యలు తీసుకోకుంటే ఊరుకోం అంటున్న బోరపట్ల గ్రామస్తులు
- తమ వెన్నంటి ఉన్న 'సిరి న్యూస్'కు కృతజ్ఞతలు

**(ప్రత్యేక ప్రతినిధి-సిరి న్యూస్) : అధికార బలం, నోట్ల కట్టల అండ చూసుకుని బోరపట్ల గ్రామ సహజ వనరులతో ఆడుకుంటున్న 'అరబిందో ఎపిటోరియా' ఫార్మా భూ ఆక్రమణల బాగోతం ఎట్టకేలకు అధికారికంగా బట్టబయలైంది. ఇన్నాళ్లూ స్థానిక అధికారులు ఆడిన సర్వేల డ్రామాలను కట్టిపెడుతూ ఇరిగేషన్ శాఖ సంచలన నివేదికను బయటపెట్టింది. గ్రామస్తుల సుదీర్ఘ పోరాటం ముమ్మాటికీ న్యాయమైనదేనని, బాధితుల పక్షాన నిలిచి 'సిరి న్యూస్' ప్రచురించిన కథనాలు అక్షర సత్యాలని ఈ నివేదికతో నిరూపితమైంది.**

బోరపట్ల పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయానికి జీవనాధారంగా ఉన్న న్యారేటి కుంటను అరబిందో యాజమాన్యం ఒక పథకం ప్రకారం మింగేసింది. ఇరిగేషన్ అధికారులు జరిపిన సర్వేలో దిగ్భ్రాంతికరమైన వాస్తవాలు వెలుగుచూశాయి. న్యారేటి కుంటకు సంబంధించిన బఫర్ జోన్ పరిధిలో ఏకంగా 38.05 ఎకరాల భూమిని కంపెనీ అక్రమంగా కబ్జా చేసినట్లు అధికారులు పక్కా ఆధారాలతో నిర్ధారించారు. ఎలాంటి కట్టడాలు నిర్మించకూడదనే కనీస చట్టాన్ని కూడా ఈ కార్పొరేట్ సంస్థ గాల్లోకి లేపేసింది.

### ఎఫ్టీఎల్ పరిధిలో యథేచ్ఛగా నిర్మాణాలు..

అరబిందో ఆక్రమణల పర్వం అంతటితో ఆగలేదు. పక్కనే ఉన్న కంసాని కుంటను కూడా సగం కంటే ఎక్కువ సమాధి చేసింది. ఇరిగేషన్ నివేదిక ప్రకారం.. కంసాని కుంట ఎఫ్టీఎల్ పరిధిలోనే ఏకంగా 39 గుంటల స్థలాన్ని కంపెనీ పూర్తిగా ఆక్రమించేసింది. అంతేకాకుండా, ఈ కుంట బఫర్ జోన్ పరిధిలోని మరో 30 గుంటల స్థలాన్ని కూడా కబ్జా చేసి తమ కంపెనీ పరిధిలోకి నెట్టేసుకుంది. ప్రకృతి ప్రసాదించిన నీటి వనరులను ఇలా ఇష్టారాజ్యంగా ధ్వంసం చేయడం వల్లే చుట్టుపక్కల బావుల్లో, బోర్లలో నీటి మట్టాలు పడిపోతున్నాయని రైతులు మండిపడుతున్నారు.



### చెరువు గర్భంలోనే గ్యాస్ పైప్‌లైన్..

కార్పొరేట్ యాజమాన్యం బరితెగింపు ఏ స్థాయికి చేరిందంటే.. ఆక్రమించుకున్న ఇరిగేషన్ స్థలంలో చట్ట విరుద్ధంగా భారీ ప్రహరీ గోడ నిర్మించడమే కాకుండా, లోపల అంతర్గత రోడ్లు కూడా వేసుకుంది. అంతటితో ఆగకుండా అత్యంత ప్రమాదకరమైన విషయం ఏమిటంటే, ఈ ఆక్రమిత స్థలంలోనే కంపెనీకి చెందిన ప్రధాన 'గ్యాస్ పైప్‌లైన్'ను కూడా ఏర్పాటు చేసింది. చెరువు గర్భంలో, బఫర్ జోన్లలో ఇలాంటి ప్రమాదకరమైన పైప్‌లైన్లు వేయడం చట్టప్రకారం నేరం. రేపు ఏదైనా ప్రమాదం జరిగి ఆ పైప్‌లైన్ లీకైతే, చుట్టుపక్కల గ్రామాల ప్రజల ప్రాణాలు గాల్లో కలవడం ఖాయం.

### ఎమ్మార్వో చేతికి నివేదిక.. ఇకనైనా చర్యలు ఉంటాయా?


ఇరిగేషన్ అధికారులు పూర్తి స్థాయి ఆధారాలతో కూడిన ఈ సమగ్ర నివేదికను హత్నూర మండల ఎమ్మార్వోకు అందజేశారు. ఇరిగేషన్ శాఖే స్వయంగా కబ్జా నిజమేనని తేల్చి, రిపోర్టును ఎమ్మార్వో టేబుల్ మీద పెట్టిన తర్వాత కూడా చర్యలు తీసుకోకపోతే అధికారుల అవినీతి మరింత బయటపడుతుంది. ఆక్రమించుకున్న భూమిలో ఉన్న ప్రహరీ గోడలను, రోడ్లను, గ్యాస్ పైప్‌లైన్లను వెంటనే కూల్చివేసి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు ఎమ్మార్వో పైన ఉంది.

### ముడుపుల మత్తులో పీసీబీ.. పచ్చబడ్డ నీళ్లే సాక్ష్యం..

భూ ఆక్రమణలు ఒక ఎత్తైతే, అరబిందో ఎపిటోరియా వదులుతున్న రసాయన వ్యర్థాలు బోరపట్ల గ్రామస్తుల పాలిట యమపాశాలుగా మారాయి. కంపెనీ నుంచి భూగర్భంలోకి వదులుతున్న విషపూరిత రసాయనాల వల్ల గ్రామంలోని బోరు నీరు పచ్చగా మారి, నోట్లోకి పోసుకోలేనంత దుర్వాసన వస్తోంది. ఇంత జరుగుతున్నా కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించింది. అధికారులు తనిఖీలకు వచ్చినప్పుడు కంపెనీ ప్రతినిధులు సిద్ధం చేసిన ఆర్ఓ వాటర్ క్యాన్లను శాంపిల్స్‌గా తీసుకుని, 'నీరు స్వచ్ఛంగా ఉంది' అని దొంగ రిపోర్టులు ఇస్తున్నారు.

### సిరి న్యూస్ నిబద్ధత.. అక్షర సత్యమైన కథనాలు..

మొదటి నుంచీ 'అరబిందో ఎపిటోరియా' కంపెనీ సాగిస్తున్న అక్రమాలను, భూ కబ్జాలను ఎప్పటికప్పుడు నిర్భయంగా బయటపెడుతూ 'సిరి న్యూస్' బోరపట్ల గ్రామస్తుల పక్షాన కొండంత అండగా నిలిచింది. కార్పొరేట్ శక్తుల బెదిరింపులకు లొంగకుండా, అధికారుల అవినీతి బాగోతాన్ని తన పదునైన అక్షరాలతో కడిగిపారేస్తూ ప్రజల్లో పోరాట పటిమను నింపింది. ఎట్టకేలకు 'సిరి న్యూస్' రాసిన పరిశోధనాత్మక కథనాలు, దానికి తోడు గ్రామస్తులు చూపిన పట్టుదల వల్లే ఇరిగేషన్ అధికారులు దిగివచ్చి క్షేత్రస్థాయి సర్వే పూర్తి చేయాల్సి వచ్చింది. ఈరోజు అధికారిక నివేదిక ద్వారా ఆక్రమణలు నిజమేనని తేలడంతో.. 'సిరి న్యూస్' రాసిన ప్రతి వార్త అక్షర సత్యమని ముమ్మాటికీ నిరూపితమైంది. తమ న్యాయమైన పోరాటాన్ని ప్రపంచానికి చాటిచెప్పి, ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన 'సిరి న్యూస్' సంస్థకు తాము ఎప్పటికీ రుణపడి ఉంటామని బోరపట్ల గ్రామస్తులు కృతజ్ఞతా పూర్వకంగా కొనియాడుతున్నారు.




# రికార్డు చెరిపి హద్దును పెంచి!

## పాటి "విల్లా" ప్రాజెక్ట్ హద్దులు దాటిందా?

- విల్లా ప్రాజెక్ట్ చుట్టూ కొత్త వివాదం
- పాటి విల్లాల పరిదెక్కడా.. ?
- పెరిగిన భూమి ఎక్కడిది ..?
- రికార్డులో ఎకరం 17 గుంటలైతే నిర్మాణాలు రెండెకరాలపైనే...
- కొను"గోలు" దారుల్లో కొత్త సందేహం
- అధికారిక సర్వే రిపోర్ట్ విడుదల చేయాలంటూ డిమాండ్

**రామచంద్రపురం(పటాన్‌చెరు), మే 29 (సిరి న్యూస్): పటాన్‌చెరు మండలం పాటి గ్రామ పరిధిలో కొనసాగుతున్న ఓ విల్లా ప్రాజెక్ట్‌పై కొత్త వివాదం చర్చనీయాంశంగా మారింది. అధికారిక పత్రాల్లో నమోదైన భూమి విస్తీర్ణం, ప్రస్తుతం ప్రాజెక్ట్ పేరుతో ప్రచారం చేస్తున్న విస్తీర్ణం, గ్రౌండ్‌లో కొనసాగుతున్న నిర్మాణాల పరిమాణం మధ్య భారీ వ్యత్యాసం ఉందంటూ స్థానికులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా చర్చ జరుగుతున్న వివరాల ప్రకారం.. డెవలపర్స్ యాజమాన్యంలో ఉన్న భూమి మొత్తం 6,897 చదరపు గజాలు మాత్రమేనని చెబుతున్నారు. సుమారు 1.17 ఎకరాలకు సమానమవుతుందని పేర్కొంటున్నారు. అయితే ప్రాజెక్ట్ ప్రకటనలు, ప్రచార సామగ్రిలో మాత్రం మొత్తం ప్రాజెక్ట్ విస్తీర్ణాన్ని 2.25 ఎకరాలుగా చూపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.**

అంతేకాకుండా ప్రాజెక్ట్ అధికారిక వెబ్‌సైట్‌లో కూడా 2.25 ఎకరాల విస్తీర్ణం ప్రస్తావించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇదే ఇప్పుడు ప్రధాన వివాదానికి కారణమైంది. "అధికారికంగా ఉన్న భూమి 1.17 ఎకరాలైతే.. మిగిలిన భూమి ఎక్కడి నుంచి వచ్చింది..?", "అదనంగా చూపిస్తున్న స్థలం నిజంగా డెవలపర్స్ యాజమాన్యంలో ఉందా..?", "లేదంటే ఇతరుల భూముల్లోకి ప్రాజెక్ట్ విస్తరించిందా..?" అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ప్రత్యేకంగా సర్వే నెం. 207/AA/3 పరిధిలో అసలు భూమి హద్దులు ఏమిటి..? ప్రస్తుతం జరుగుతున్న నిర్మాణాలు అనుమతుల మేరకేనా..? లేక అదనపు విస్తీర్ణంలో పనులు సాగుతున్నాయా..? అనే అంశాలపై స్థానికులు స్పష్టత కోరుతున్నారు. "గ్రౌండ్‌లో కనిపిస్తున్న నిర్మాణాల విస్తీర్ణం, పత్రాల్లో ఉన్న భూమి విస్తీర్ణంతో సరిపోలడం లేదు" అంటూ కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

### సర్వే నివేదికలు వెల్లడించాలి...

ఇదే సమయంలో అనుమతులకన్నా ఎక్కువ విస్తీర్ణంలో నిర్మాణాలు ప్రారంభించారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పూర్తి స్థాయి భూ సర్వే నిర్వహిస్తే అసలు వాస్తవాలు బయటపడతాయని స్థానికులు అంటున్నారు. రెవెన్యూ శాఖ, మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం సంయుక్తంగా సర్వే చేసి భూమి హద్దులు, యాజమాన్యం, అనుమతుల వివరాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ప్రాజెక్టుకు సంబంధించి అధికారిక సర్వే రిపోర్ట్ ఉందా..? ఉంటే దాన్ని ఇప్పటివరకు ప్రజలకు ఎందుకు అందుబాటులో ఉంచలేదన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. "వాస్తవంగా ఎన్ని ఎకరాల్లో ప్రాజెక్ట్ ఉంది..?", "ఎంత భూమికి అనుమతులు ఉన్నాయి..?", "నిర్మాణాలు జరుగుతున్న మొత్తం స్థలం ఎవరి పేర్లలో ఉంది..?" వంటి అంశాలపై సంబంధిత అధికారులు పూర్తి వివరాలు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.




### కొనుగోలుదారుల్లో ఆందోళన ?

ఈ వివాదం నేపథ్యంలో ఇప్పటికే కొంతమంది కొనుగోలుదారుల్లో ఆందోళన నెలకొన్నట్లు సమాచారం. భవిష్యత్తులో భూమి హద్దులు, యాజమాన్యం, అనుమతులపై వివాదాలు తలెత్తితే బ్యాంకు లోన్లు, రిజిస్ట్రేషన్, లీగల్ క్లియరెన్స్, కోర్టు కేసులు వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ పరిశీలకులు హెచ్చరిస్తున్నారు. ప్రాజెక్ట్‌లో పెట్టుబడులు పెట్టే ముందు పూర్తి పత్రాలు, అనుమతులు, భూ రికార్డులు, సర్వే వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలని సూచిస్తున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం.. ప్రాజెక్ట్ ప్రచారంలో చూపిస్తున్న మొత్తం విస్తీర్ణం, అధికారిక రికార్డుల్లో ఉన్న భూమి మధ్య తేడాపై స్పష్టత రాకపోతే భవిష్యత్తులో పెద్ద స్థాయి వివాదాలకు దారితీసే అవకాశం ఉందని అంటున్నారు. ముఖ్యంగా ప్రాజెక్ట్ విస్తరణ పేరుతో ప్రభుత్వ భూములు, రోడ్లు లేదా ఇతర వ్యక్తుల భూములు కలిసిపోయాయా అనే కోణంలో కూడా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక ఈ ఆరోపణలు, భూమి విస్తీర్ణంపై వస్తున్న అనుమానాలపై సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలు వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ అంశాలపై ప్రాజెక్ట్ ప్రతినిధుల అధికారిక స్పందన తెలియాల్సి ఉంది.

